ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 18, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- IV నంబరు --3

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 27

## THURSDAY, THE 18th MARCH, 2010

**13 L.A. IV SESSION, VOL—IV No. - 3**

**27 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 21 వ రోజు)**

**గురువారము, మార్చి 18, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

3. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. స్వల్పవ్యవధిప్రశ్నలు

6. ప్రకటన

19.3.2010న చర్చకు తీసుకోబడే బిల్లుల గురించి

7. సభా సమక్షములో ఉంచిన పత్రము

8. ప్రభుత్వ బిల్లులు

i) 2010, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు

ii) 2010, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినవి)

9. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

10. అర్జీల సమర్పణ

11. సభా కార్యక్రమము

సభాసమయాన్ని నియమావళి ప్రకారం సద్వినియోగపరచడం గురించి

12. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కోనేరు రంగారావుగారి మృతిపట్ల

13. సభా కార్యక్రమము

ముస్లిం మైనారిటీలకు 4 % రిజర్వేషన్లపై లఘుచర్చ గురించి

14. జీరో అవర్

15. ప్రభుత్వ తీర్మానము

రాష్ట్రపతి ఉత్తర్వులో మార్పు కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి


----------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

గురువారం తేది 18 మార్చి, 2010

....

( సభ ఉదయం 9 గంటలకు ప్రారంభమైనది. గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

( సభ ప్రారంభం కాగానే తెలుగుదేశం పక్షానికి చెందిన పలువురు సభ్యులు ఖాళీ నీళ్ల బిందెలు తలలపై పెట్టు కుని '' ఇదేమి రాజ్యం నీళ్లివ్వని రాజ్యం '' అంటూ నినాదాలు చేస్తూ సభలో ప్రవేశించారు. ప్రజారాజ్యం పార్టీకి చెందిన సభ్యులతో బాటు మరి కొందరు ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు.)

MR. DEPUTY SPEAKER: This is not correct. I request the Members to maintain the dignity of the House. దయచేసి సభ్యులు సభా మర్యాదను కాపాడాలి. అది తప్పండి. Please do not bring those things inside the House. Please do not exhibit. Please withdraw whatever you are exhibiting. This is not proper. This is not proper. This is not proper. I request the Hon'ble Members to please remove those things from the House. సభా మర్యాదల్ని, సాంప్రదాయాల్ని మీరందరూ కాపాడాలి. దయచేసి అటువంటివి లోపల ప్రదర్శించవద్దు. Please remove those items. This never happened. Very, very unfortunate. Please. I cannot allow those things to be exhibited in the House.

(Interruptions)

This is not proper. This is not proper. This is not proper. Once again, I am requesting the Hon'ble Members to maintain the dignity of the House. It is not proper. You can express your concern. But, this is not the way. Please withdraw those things. Please withdraw those things. Please withdraw those things. Please withdraw those things. The dignity of the House should be maintained. Please.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: The Adjournment Motion given notice of by Sri P. Ramulu garu and others regarding the hardships being faced by the people for drinking water in rural areas in the State is disallowed.

(2) The Adjournment Motion given notice of by Smt. B. Sobha Nagi Reddy garu and others regarding the severe drinking water problem in the State is disallowed.

(3) The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the steps to be taken to overcome the severe drinking water problem in rural and urban areas of the State is disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the hardships being faced by the employees, workers and poor people due to rising prices of all commodities is disallowed.

(5) The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding severe shortage of drinking water in the State is disallowed.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: All the Adjournment Motions are disallowed. May I advise the Hon'ble Members that this issue has, already, been discussed in detail before. Inspite of that, you can always come back in other form.

(Interruptions)

అవునండీ. గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి సరఫరా గురించి మనం ఆల్‌రెడీ సుదీర్ఘంగా చర్చించాము. ఇంకో సందర్భంలో we can make it again.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (నగరి): డ్రింకింగ్ వాటర్ గురించి డిస్కస్ చేయలేదండీ.

శ్రీ గంగుల కమలాకర్(కరీంనగర్): గ్రామీణ ప్రాంతాలలో నీళ్లు లేవు. ముఖ్యమంత్రి గారు నిధులిచ్చామంటున్నారు.కాని జిల్లాలలో ఒక్క రూపాయి లేదు, బోర్లు లేవు. ఉన్నవి ఎండిపోయాయి.

MR. DEPUTY SPEAKER: Please co-operate with the business of the House. Today there is important business. We have important business to transact today. చర్చలో పాల్గొనడానికి అవకాశాలు చాలా వున్నాయి. అందులో పాల్గొనండి.

( మీ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి వుంది అధ్యక్షా. మంచినీళ్లు ఇవ్వండి, గొంతులెండిపోతున్నాయి, నీళ్లివ్వలేని ప్రభుత్వం గద్దె దిగాలి – అంటూ పలువురు ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగేరు.)

MR. DEPUTY SPEAKER: Please resume your seats. ఈ రోజు గౌరవ సభ్యులకు మళ్లీ గుర్తు చేస్తున్నాను. ఈ రోజు చాలా ప్రధానమైన అంశాలు అజెండాలో ఉన్నాయి. అవునండీ. దీనిని గురించి మనం ఆల్‌రెడీ చర్చించుకున్నాం. We have already discussed it. The House has discussed this issue. You can take it up again in the other form. ఇంకా సందర్భాలున్నాయి. మళ్లీ మాట్లాడుకోవచ్చు. we can definitely discuss the issue again. We have important business today. Please co-operate with the business of the day.

(Interruptions)

This is very important issue. There are other forms in which you can discuss. Please co-operate. Please co-operate.

(Interruptions)

There are important items of business today. Please co-operate.

(Interruptions)

Please co-operate. Please co-operate. You can discuss again in other form. Please co-operate. Please co-operate. Please co-operate. Once adjournment motion is disallowed I am not going to allow any discussion. I will not allow.

డా. జె. గీత (సమాచారవశాఖమంత్రి) : స్పీకర్ సార్, తమరొకసారి డిసెలవ్ చేశాక, దాని మీద వారిని ఇంకో ఫాంలో రమ్మని చెప్పండి సార్. వాటర్ అందరికీ కావాలి. డిమాండ్సు కూడా వున్నాయి. వాటిలో మాట్లాడుకోడానికి అవకాశాలున్నాయి. ప్రతి రోజూ ఇలా హౌస్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. మంచినీటి సమస్య మీ ఒక్కరికే కాదు, అందరికీ వుంది. వేరే ఫాంలో రమ్మనండి, అంతే గాని ఇలా హౌస్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. It is not correct to stall the House every day on some pretext or the other. తప్పకుండా వేరే ఫాంలో రమ్మనండి. ఎంత సుదీర్ఘమైన చర్చ జరగాలన్నా జరుగుతుంది.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: Listen to me. Please co-operate. This is not proper. ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. Please resume your seats. Please resume your seats. Please resume your seats.

ఉ.9.10

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : వారికి అవకాశం ఇచ్చారు. మాకు కూడా మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వండి.

డా.కె. రోశయ్య(ముఖ్యమంత్రి) : సార్. నాకు మైక్ ఇచ్చారు. కాబట్టి, వారికి (గాలి ముద్దుకృష్ణమనాయుడు గార్కి) మైక్ ఇవ్వాలిట. నేను కూర్చుంటాను. వారికి మైక్ ఇవ్వండి. వారు చాలా విషయాలు చెపుతారు. ప్రతిపక్ష నాయకులు లేచినప్పుడు, వారికి అవకాశం ఇవ్వాలని వారు (గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు) అంటుంటారు. ముఖ్య మంత్రిగా....

(అంతరాయం)

మీరు అట్లా అంటల్లేదు. వారికి ఇచ్చారు. కాబట్టి మాక్కూడా అవకాశం ఇవ్వండి. మేము ప్రజల తరఫున లేము, మీరొక్కరే ప్రజల తరఫున ఉన్నారని అనుకొనే పద్ధతి బాగుండదు. అందరూ ప్రజల తరఫునే ప్రజల బాగోగులు చూడ్డానికే వచ్చారు. కాకపోతే, మీరు ఇంకా బాగా ఎఫెక్టివ్‌గా చూడ్డానికి వచ్చి ఉండవచ్చు. అధ్యక్షా, మంచినీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవం. దాన్ని పరిష్కరించే దిశలో ప్రభుత్వం పనిచేస్తోంది. వారానికి ఒక పర్యాయం సంబంధిత అధికారులతో, కలెక్టర్స్‌తో మాట్లాడి, చీఫ్ సెక్రెటరి యాక్షన్ తీసుకొంటున్నారు. నేను మనవి చేసేది ఏమిటంటే, సభలో '344 నిబంధన క్రింద అంశాలు రావడం లేదు, కాలింగ్ అటెన్షన్స్ రావడం లేదని' అక్కడ నుండి ఒక మాట వినిపించింది. నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను. ఎలా వస్తాయి? సభని నడవనీయకుండా...

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ; మేమా? నేనా?

డా. కె. రోశయ్య : మీరు వినండి. మీపేరు ఎత్తలేదు. మీ ఊరెత్తలేదు. నేనా? నేనా? ఎందుకండీ మీకంత తొందరా? మీ పేరని ఎవరన్నారు? సభని మరీ ఇట్లా చులకనగా చేయవద్దు. మనం సమయాన్ని దృష్టిలో పెట్టుకొని బిజినెస్ నడిపించుకోవాలి. ఈ రోజే కాదు, చట్ట సభలు పుట్టిన దగ్గర నుండి కూడా, నిబంధనల మేరకు మనం నడుపుకోవాలి. అవసరమైన విషయాన్ని, ప్రజలను ఇబ్బంది పెడుతున్న అంశాన్ని హై లైట్ చేయాలని అనుకొన్నారు. సరే ఆ పద్ధతిలో చేశారు. కాదని అనడం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచిస్తున్నది. దీనిపై చర్చ కావాలంటే, తమతో మాట్లాడి టైమ్ ఫిక్స్ చేసి మాట్లాడవచ్చు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): అధ్యక్షా, మీరు కూడా చెప్పవచ్చు. మీకు కూడా బాధ్యత ఉంది.

డా. కె. రోశయ్య : నర్సింహులు గారు మీరసలు తప్పు మాట్లాడనే మాట్లాడరు. అధ్యక్షా, ఇటువంటి సమస్య ఏదైనా ఉంటే, మనం మాట్లాడుకోవచ్చు. డిమాండ్స్‌పై మాట్లాడుకోవచ్చు సంబంధిత ఆర్.డబ్ల్యు.ఎస్., మంత్రిగానీ, పంచాయితీ రాజ్ మంత్రిగానీ ఎవరైనా రెస్పాండ్ అవుతారు. అవసరమైతే నేను కూడా ఒక మాట మాట్లాడ్డానికి ప్రయత్నం చేస్తాను. ఉన్న సమయాన్ని వృధా చేసుకోకుండా let us get into the business. మీరు సమస్యను హైలైట్ చేయాలనుకున్నారు. చేశారు. హైలైట్ అయింది. దానికి నేను కాదనడం లేదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, బోర్లు ఎండిపోయాయి.

(అంతరాయం)

మిస్టర్‌డెప్యూటీ స్పీకర్: ముఖ్యమంత్రి గారు స్పందించారు. Every week he is conducting a review meeting. The Hon'ble Chief Minister already told. The adjournment motions are already disallowed. Let us go on to the business. Q. No. 1736.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : ముఖ్యమంత్రి గారు సమస్యా పరిష్కారానికి ఏమీ చెప్పలేదు.

మిస్టర్‌డెప్యూటీ స్పీకర్: ప్రతి వారం ఈ మంచినీటి సమస్యపై రెవ్యూ మీటింట్స్ పెట్టుకొంటున్నట్లు ముఖ్యమంత్రి గారుచెప్పారు. If you want to come in other form for discussion definitely we will allow. Definitely we will allow. Definitely we will allow to discuss in other form.

SRI PONNALA LAKSHMAIAH (MINISTER FOR MAJOR IRRIGATION): Mr. Speaker, Sir,

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభలో రూల్స్ ఏ విధంగా పాటించాలో మీరు తెలుసుకోండి. గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించారు. ఆయనకు మైక్ ఇస్తే, మీకూ మైక్ ఇవ్వాలని కాదు. Please go back.

(అంతరాయం)

Adjournment Motions are disallowed. There cannot be any more discussion on this. Please go back. Please call back your Members. కమలాకర్ గారు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై చర్చ జరగదు. I have already disallowed the adjournment motions. Come in other form. We will positively allow. I request you. You are all Hon'ble Members. Please go back. Please go back. Please do not behave like that. మీకు క్వశ్చన్ అవర్ అక్కరలేదా? ముఖ్యమైన ఎజండా ఉంది. అది అక్కరలేదా. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

Do not you want the House to run? ఈ రోజు మీకు జీరో అవర్‌లోనో, స్పెషల్ మెన్షన్‌లోనో అవకాశం ఇస్తాను. Today I will give special mention. I will give special mention today.

(Interruptions)

Today, itself, I will give special mention. Today, itself, I will give you special mention.

(Interruptions)

No. It is not correct.

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.17 A.M)

ఉ.9.30

(సభ ఉదయం 9.35 గంటలకు తిరిగి సమావేశమైనది.
గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

( స్పీకరు పోడియంలో నిలబడి తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ శాసన సభ్యులు '' మంచి నీళ్లు కావాలి అంటూ '' అంటూ నినాదాలు చేయసాగేరు. )

MR.DEPUTY SPEAKER: Let us go on with the question hour. Please don't do that.

(అంతరాయం)

దయాకర రావు గారూ ,ఇప్పుడు ఫస్ట్ క్వశ్చన్ మీదే. ఎట్లా అండీ? హౌస్ జరగాలని లేదా మీకు? You don't feel responsible. You don't want the House to run. You are wasting the valuable time of the House like this every day. అవునండీ ప్రధానమైన సమస్య. అందులో డౌట్ లేదు. దాని మీద తప్పకుండా చర్చించుకుందాం. ఇంకా టైం వుంది. తప్పకుండా చర్చించుకుందాం. Once I have disallowed the Adjournment Motion, I am not going to give you an opportunity. దీని గురించి మీకు సీరియస్‌నెస్ వుంటే, దీనికి ప్రాధాన్యత యివ్వాలని మీకుంటే తప్పకుండా మనం చర్చించుకుందాం . ఇంకో అవకాశం తీసుకుని, ఇంకో మార్గం ద్వారా మనం చర్చించుకుందాం.

(అంతరాయం )

This is question hour. చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్స్ మీ సభ్యులే లేవనెత్తారు. ఉపయోగించుకోవాలి. సభా సమయాన్ని మీరు ఉపయోగించుకోవాలి. కాని మీరు ఈ విధంగా చేస్తే మాత్రం కరెక్టు కాదు.

(అంతరాయం )

Once again, I am requesting the Hon'ble Members, చాలా ముఖ్యమైన అంశాలు ఈ రోజు మనకు వున్నాయి చర్చించాల్సినవి. దయచేసి వాటికి మీరు ప్రాధాన్యత యివ్వండి.

(INTERRUPTIONS CONTINUED)

We cannot run the House like this. House will be adjourned for a long time. I am very clear. House will be adjourned for a long time. We cannot go on like this. నేను మిమ్మల్ని పదే పదే రిక్వెస్టు చేస్తున్నాను. క్వశ్చనవర్ వుంది.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

The House is adjourned for half an hour.

(Then the House adjourned at 9.37 a.m.)

ఉ.11.00

(విరామానంతరం సభ ఉదయం 11.01 గంటలకు మరల సమావేశమయ్యింది. మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు తమ స్థానాల వద్ద నుంచుని మంచి నీళ్ల సార్..... అంటూ అంతరాయం కలిగించసాగారు )

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు(మైకు లేకుండా ) ః త్రాగునీటి సమస్య చాలా దారుణంగా ఉంది సార్.... బోర్లు ఎండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా మాకూ బాధ్యత ఉంది సార్.... మాకు ఒకసారి మైకు ఇస్తే దాని గురించి తెలియజేస్తాం.... దానిపై ముఖ్యమంత్రి గారు రియాక్ట్ అయితే బాగుంటుంది.

MR.DEPUTY SPEAKER: I request the Members to co-operate. We already lost two valuable hours. I request all the members to co-operate. Please sit down. ఇప్పటికే ఎంతో విలువైన రెండు గంటల సభా సమయం వృథా అయ్యింది. దయచేసి కూర్చోండి .....

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు(మైకు లేకుండా ) ః ప్రధన ప్రతిపక్షంగా మాకు కూడా బాధ్యత ఉంటుంది కద సార్? ముఖ్యమంత్రి గారు దీనిపై స్పందించాల్సిన అవసరముంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మంచినీటి సమస్య పైన ముఖ్యమంత్రి గారు స్పందించారండీ..... దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నదీ చెప్పారు. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసలౌ అయ్యాక దానిపై చర్చకు అనుమతించటం జరగదు. దయచేసి కూర్చోండి. Now Question No. 1736 Minister for Major and Meidum Irrigation.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం.201(1663)

MR. DEPUTY SPEAKER: Q.No.201(1663) is postponed at the request of the member.

### ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం.202(1736)

Sarvasri M.Venkateshwara Rao (Nizamabad Rural), Errabelli Dayakar Rao (Palakurthi) M.Narsimhulu, P.Mahender Reddy(Thandur) L.Ramana (Jagityala) G.Jaipal Yadav(Kalvakurthi) - Will the Hon'ble Minister for Major Irrigation and Medium Irrigation be pleased to State:

a. Whether it is a fact that tenders have been called for and agreement entered into with the contractors for construction of Pranahita Chevella Project;
b. Package-wise estimations of Pranahita Chevella Project; the details of the organizations with whom agreement was entered into;
c. the details of mobilization advance paid to the Contractors with whom agreement was entered into; and
d. the details of progress of the works?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a. Yes Sir.
b. to (d) details are placed on the table of the House (అనుబంధము-I)

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఎ మరియు బి ప్రశ్నలకు సరియైన సమాధానాలిచ్చారు. అయితే సి డి ప్రశ్నలకు సక్రమమైన సమాధానాలు రాలేదు. ముఖ్యంగా 160 టిఎమ్‌సిల నీటిని లిఫ్ట్ చేసేటటువంటి ఈ ప్రాజెక్టు కోసం ఏయే రిజర్వాయర్లలో వరద సమయాల్లో వచ్చిన నీటిని నిల్వ చేయదలచుకున్నారు? దానికి కావలసిన మొత్తం పవర్ ఎంత? అదేవిధంగా ఎటిపి రిపోర్ట్‌లో మీరు ఎంత చూపించారు? టెండర్స్ ఎంతకు పిలిచారు? రూ. 17000 కోట్ల అంచనాతో ఉన్న ఈ ప్రాజెక్టును ఈ సంవత్సరం రూ. 38,500 కోట్లకు పెంచిన మాట వాస్తవమేనా? గత సంవత్సరం రూ. 800 కోట్లు ఖర్చు పెట్టినట్లు ప్రభుత్వం లెక్కలు చూపించింది. ఏయే పనులు చేయిస్తే రూ. 800 కోట్లు ఖర్చయ్యింది? ఈ బడ్జెట్‌లో రూ. 800 కోట్లు పెట్టారు. ఏయే పనుల నిమిత్తం ఆ రూ. 800 కోట్లు పెట్టారు? దయచేసి ఈ వివరాలు తెలియజేయాలని మంత్రి గారిని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ.11.10

శ్రీ కె. ఎస్. రత్నం (చేవెళ్ల): అధ్యక్షా, తెలంగాణ ప్రాంతాలకు నీరందించాలని ఉద్దేశ్యంతో చేవెళ్ల నియోజకవర్గంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రారంభోత్సవంచేసిన ఈ ప్రాజెక్ట్ నత్తనడక నడుస్తున్నది. శంఖుస్థాపనచేసిన నాటినుండి ఈరోజువరకు రిజర్వాయర్ నిర్మాణానికై ఆ ప్రాంతంలో ల్యాండ్ ఎక్విజిషన్‌కోసం నోటీసులు ఇవ్వటంగాని, సర్వేచేయటంగాని జరగలేదు. రిజర్వాయర్ పనులు చేపట్టకముందే పైప్‌లైన్స్ వేసుకుంటూ వస్తున్నారు. నిజంగా నీరు ఉండి వస్తే అవి ఎక్కడ రిజర్వ్ చేస్తారనేది కూడా మంత్రిగారు చెప్పాలి. ఈ ప్రాంతంలో రైతులు బోరుబావులమీద ఆధారపడి అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ ప్రాజెక్ట్ వస్తుందని ఎంతో ఆశలు పెట్టుకున్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్ట్ వస్తుందా, వస్తే ఎన్ని రోజులలో వస్తుంది, ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఈరోజు కేటాయింపులు చూస్తే మరో 50 సంవత్సరాలు అయినా ఈ ప్రాజెక్ట్ పూర్తి కాదని లెక్కలు చెబుతున్నాయి. ఎప్పటిలోగా పూర్తిచేస్తారనేది స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: అధ్యక్షా, ఇది తెలంగాణలో మెయిన్ ప్రాజెక్ట్. దీనికోసం దాదాపు 18 రోజులపాటు పాదయాత్ర చేశాము. ఏదిఏమైనప్పటికీ ఈ ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ద్వారా మా వరంగల్ జిల్లాకు కూడా లాభం జరుగుతుంది. వరంగల్ జిల్లాకు సంబంధించిన పెద్దలు పొన్నాల లక్ష్మయ్యగారు అయిదారు సంవత్సరాలనుండి ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. వీరు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ ప్రాణహిత-చేవెళ్ల ఒక్క ప్రాజెక్ట్ అయినా వీరు చేపడతారు, ఈ తెలంగాణకు న్యాయం జరుగుతుందని మేమంతా ఆశపడ్డాము. లక్ష్మయ్యగారిని ఒక్కటే కోరుతున్నాను. వారు రోజుకు ఒక స్టేట్‌మెంట్ ఇస్తారు. జాతీయ హోదా వచ్చిందని ఇస్తారు. ప్రధాని ప్యాకేజ్‌నుండి తొలగించామని స్టేట్‌మెంట్ ఇస్తారు. కేంద్రంనుండి ఒక స్టేట్‌మెంట్ ఇస్తుంటే అది పట్టించుకోనే పట్టించుకోకుండా వీరొక స్టేట్‌మెంట్ ఇస్తారు. కేంద్రంవారు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్స్ ఇచ్చినా వీరు కేంద్రంనుండి డబ్బు వస్తుంది, ప్రధాని ప్యాకేజ్‌నుండి వస్తుంది, ఇక్కడనుండి అక్కడనుండి వస్తుందంటూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారు, మమ్ములను మభ్యపెడుతున్నారు. నేను లక్ష్మయ్యగారిని సూటిగా అడుగుతున్నాను. మీరు రూ.800 కోట్లు ఏమి చేశారు? సర్వే పేరుమీద తిన్నారని అంటున్నారు. రూ.294 కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఇచ్చారు. నాయనా, మీ కాంట్రాక్టర్లు ఎవరికి ఇచ్చినా మాకు సంబంధం లేదు. ఆ కాంట్రాక్టర్లద్వారా ఎవరు తిన్నారు, ఏమి తిన్నారు అనేది కూడా మేము అడగదలచుకోలేదు. మీరు ఎప్పటివరకు దీనిని పూర్తిచేస్తారు? రూ.40,000 కోట్లనుండి రూ.50,000 కోట్లకు కూడా పోతుందని అంటున్నారు. ఇప్పుడు పెట్టిన బడ్జెట్‌లో రూ.700 కోట్లు

కూడా లేవు. మీరు ఎప్పటివరకు పూర్తిచేస్తారు? పూర్తి చేయకపోతే ఏమి చేస్తారో చెప్పండి. తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్ట్ ఇది ఒక్కటే. నాయనా, లక్ష్మయ్యగారి పేరు శాశ్వతంగా ఉంటుంది. దీనిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారో దయచేసి స్పష్టంగా చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎల్. రమణ: అధ్యక్షా, రాజ్యాంగం రచించిన డాక్టర్ అంబేద్కర్‌గారి పేరు పెట్టిన ప్రాజెక్ట్ ఇది. వారికి ఘనమైన నివాళి అర్పించే అవకాశం ఈవిధంగా వస్తుందని మేము భావిస్తున్నాం. ప్రాణహితవద్ద బ్యారేజ్ ఎక్కడైతే ప్రారంభం అవుతుందో అది మా కరీంనగర్ జిల్లా చివరన ఉండే అనంతగిరివద్ద ఉంది. దాదాపు రూ.18,000 కోట్ల అంచనాలతో చేపడుతున్నట్లు ఇందులో ఉన్నది. కరీంనగర్ జిల్లాలో ఉండే ఆయకట్టు ఎంతవరకు సాగులోకి వస్తుందో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రూ.40,000 కోట్ల దానికి కేవలం రూ.700 కోట్లు కేటాయించటంవలన పనులు నామమాత్రంగా నడుస్తున్నాయి. దీనిని ఫేజ్-1, ఫేజ్-2గా విభజించి కరీంనగర్‌లో ఉన్న పనులను ఫేజ్-1లో చేర్చినట్లయితే, ఆ నిధులను ప్రాధాన్యతా క్రమంలో మొత్తంగా ఖర్చుపెట్టినట్లయితే ఆ పనులు ఉపయోగపడతాయనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. పెట్టిన ఖర్చు కూడా నామమాత్రంగా ఉన్నది. కేవలం అంచనాలు తయారుచేయటానికి, సర్వేచేయటానికి తప్ప పనులు జరగవు. ప్రాజెక్ట్ నిర్మాణం తాలూకా ఖర్చుచేసి ప్రాజెక్ట్‌ను ఆచరణలో నిర్మించాలి. వెనుకబడిన తెలంగాణకు ఇది ప్రధానమైన ప్రాజెక్ట్ కాబట్టి దీనిని పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణాలోనే ప్రెస్టేజియస్‌గా టేకప్ చేసిన ప్రాణహిత-చేవెళ్ల వాస్తవంగా కార్యరూపం దాలుస్తుందా? ఎందుకంటే దీనికి కావలసిన 3,000 మెగావాట్ల విద్యుతే ఎక్కడనుండి తీసుకువస్తారు? ఇదంతా ప్రభుత్వమే భరిస్తుందని లాస్ట్ టైమ్ ప్రభుత్వం ఇదే అసెంబ్లీలో ఆన్సర్ చేయటం జరిగింది. ఈనాడు ఈ ప్రాజెక్ట్‌కు రూ.40,000 కోట్ల నిధులు కావలసి ఉండగా గత రెండు సంవత్సరాలుగా చూస్తే ఒక సంవత్సరం రూ.600 కోట్లు, మరొక సంవత్సరం రూ.700 కోట్లు ఇచ్చారు. ఈవిధంగా కేటాయిస్తూ పోతుంటే ఎన్ని సంవత్సరాలలో దీనిని పూర్తిచేస్తారు? దీనికి నేషనల్ ప్రాజెక్ట్ అయ్యే స్కోప్ లేకున్నప్పటికీ దీనిని నేషనల్ ప్రాజెక్ట్ చేస్తామని చెబుతున్నారు. గ్రావిటీలేని ఈ ప్రాజెక్ట్, కంప్లీట్‌గా లిఫ్ట్ ఇరిగేషన్‌మీద డిపెండ్ అయిన ఈ ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితుల్లో నేషనల్ ప్రాజెక్ట్ అయ్యే సమస్యే లేదు. కాని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుమీద రూ.600 కోట్లుగాని, రూ.700 కోట్లుగాని ఏవిధంగా మీరు ఖర్చుపెట్టారు? ఇ.పి.సి. సిస్టమ్‌ను మొట్టమొదటిసారిగా ఇంట్రడ్యూస్‌చేసి ఎస్టిమేట్‌ను కూడా కాంట్రాక్టరే చేసుకునే పరిస్థితి కల్పించారు. డిపార్ట్‌మెంట్ తరపున ఒక్క లైన్ ఎస్టిమేట్ మాత్రమే ఇస్తే ఇ.పి.సి. విధానంలో వారే ఎస్టిమేట్‌చేసుకుని కంప్లీట్‌గా మొబిలైజేషన్ అడ్వాన్సెస్ పేరుమీద డ్రా చేశారు తప్ప ఈరోజువరకు పనులు మొదలయ్యే పరిస్థితి

లేదు. ఎప్పటికల్లా దీనిని కంప్లీట్ చేస్తారు? 3000 మెగావాట్ల విద్యుత్‌ను ఏవిధంగా ప్రొక్యూర్ చేస్తారు?

MR.DEPUTY SPEAKER: Yes Akbaruddin Owaisi.

SRI AKBARUDDIN OWAISI (Chandrayana Gutta): Hon'ble Speaker Sir, through you I would like to ask the Hon'ble Minister some specific questions.

The first question which I wish to ask is what would be the total Ayacut area in acreage covered under this project? Secondly, how many districts would be covered in this project? Thirdly, the Hon'ble Minister in his reply had given details about the agreement value and also the mobilization advance paid. When we go through this, what we understand is that many works had been given to MAYTAS also. If we have to calculate the mobilization advance which has been released to MAYTAS, almost 20% of the total amount of Rs.341.63 crores had already been given to MAYTAS. It is not only just the MAYTAS, but there are other partnership firms with MAYTAS. Through you I would like to ask the Hon'ble Minister what is the financial status of the MAYTAS Company? Metro train when it was supposed to be brought to Hyderabad, MAYTAS and other companies had a joint venture, but, because of the poor financial position of MAYTAS, the contract was cancelled. What would be the fate of this mobilization advance which has been released to MAYTAS?

I would also like to know how far this project had gone? What is the present state of this project? What is the total cost of this project ? What would be the Mega watt power requirement for this project? What would be the additional expenditure on this project? When a reply is given about this project, the reply should be not only in respect of the project but also on the power requirement. I hope the Hon'ble Minister would give me specific reply on this. We raise only the issue here, but we do not give any political speech. Straight-forward questions we ask, but we do not get replies for them. I hope that we get a proper reply at least now and also after a reply is given, another opportunity or chance should be given for clarifications.

Lastly, what I would like to ask is whether the Government of Andhra Pradesh is inclined to request the Central Government to take up this project as a national project? Is there any proposal from the State Government to go in delegation to Delhi to request the Prime Minister to take up this Project?

శ్రీ గుండ మల్లేష్ (బెల్లంపల్లి): సర్, అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ ఈ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్. మహారాష్ట్ర బోర్డర్‌నుండి వచ్చే ప్రాణహితద్వారా 4 జిల్లాలకు నీటి సదుపాయం జరుగుతుందనే పెద్ద ప్రచారం జరిగింది. టెండర్లను డబుల్ డబుల్ మార్చటం జరిగింది. 11 జాగాలలో శంఖుస్థాపనలు జరిగాయి. అది పూర్తిచేయటానికి నిధులు రావటంలేదు. జాతీయ ప్రాజెక్ట్‌గా దీనిని గుర్తించాలని మేము చెబుతున్నాము, ప్రభుత్వ పక్షాలవారు చెబుతున్నారు. కాని ఆచరణలో నోచుకోవటంలేదు. ఒక అఖిలపక్ష డెలిగేషన్‌ను కేంద్రప్రభుత్వంవద్దకు తీసుకెళ్లి ఈ భారీ

ప్రాజెక్ట్ పరిష్కారానికి చర్య తీసుకుంటారా? లేదంటే, దశలవారీగా, అంటే ఆ నీరు ఎక్కడనుండైతే ప్రారంభం అవుతుందో ఆదిలాబాద్ జిల్లానుండి ప్రారంభం అవుతుంది – ఫస్ట్ ప్రిఫరెన్స్‌గా ఆ జిల్లాకు ఇవ్వండి, తరువాత మిగిలిన జిల్లాలకు ఇవ్వండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): ఇది తెలంగాణ జిల్లాల్లో 7 జిల్లాలకు సంబంధించిన ఈ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ తెలంగాణ జిల్లాలకు ప్రాణంపోసేటువంటి ప్రాజెక్ట్ . ఇది చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ . ఈ ప్రాజెక్ట్‌కు జాతీయహోదా కల్పించటానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా, లేదా, ఆవిధంగా కేంద్రప్రభుత్వం గుర్తించిందా, లేదా, రాష్ట్ర ప్రభుత్వం తరపున దీనికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయటానికి కావలసిన నిధులు, సరిపోయే నిధులు కేటాయిస్తారా, లేదా, దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి చేస్తున్నారా, లేదా అని అడుగుతున్నాను.

ఉ. 11.20

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రపంచంలో ఇంతవరకు అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అమెరికాలో ఉంది. అమెరికాలోని హోవర్ డ్యాము దగ్గర నుంచి 11 టియంసిల నీటిని నాలుగు వందల నుంచి ఐదు వందల అడుగుల ఎత్తుకు నీటిని తీసుకొస్తున్నారు. 11 టియంసిలతో 6.85 లక్షల ఎకరాలకు సప్లిమెంటరీ ఇరిగేషన్ ఇస్తున్నారు. 14 నగరాలకు నీటి సరఫరా చేస్తున్నారు. అది గాక కొలరాడో రీచ్ దగ్గర క్రిందకు నీళ్లు రావడంతో దాని నుంచి జల విద్యుత్ తీసుకొస్తున్నారు. ప్రపంచంలో అతి సంపన్న దేశంలో, డబ్బులను నీళ్లలా ఖర్చు పెట్టే దేశంలో 11 టియంసిలతో దాదాపు ఏడు లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సదుపాయం, 14 నగరాలకు మంచినీటి సరఫరా, దీంట్లో మళ్లీ విద్యుత్ ఉత్పాదన చేయడం జరుగుతోంది. కానీ ఇక్కడ ఈరోజు 160 టియంసిలను పదిహేను వందల అడుగుల ఎత్తుకు రూ. 38500కోట్ల ఖర్చుతో 3750 మెగావాట్ల విద్యుత్ వినియోగంతో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును చేపడుతున్నారు. రాష్ట్రంలో ఈరోజు విద్యుత్ కోతతో పరిశ్రమలు వారంలో మూడు రోజులు మూతపడుతున్నాయి. భారతదేశంలో 2010లో ఈ పరిస్థితి వుందంటే మనకు సిగ్గుచేటు. ఈరోజు గ్రామాలలో విద్యుత్ లేదు. అలాంటిది మొత్తం ఉత్పత్తిలో మూడోవంతు ఈ ప్రాజెక్టుకు కేటాయించి, అంతా అనుకున్నట్లుగా జరిగి అద్భుత ఫలితాలు వస్తే 19లక్షల ఎకరాలకు నీరు ఇస్తారు. ఈ అసంబద్ధమైన ప్రాజెక్టు స్థానంలో, ఆర్థిక వనరులు, విద్యుత్ కోత వున్న నేటి పరిస్థితుల్లో, ప్రత్యామ్నాయాన్ని ఆలోచించాలి. తెలంగాణా ప్రాంతంలో పై స్థాయిలో 900 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతోంది. మహబూబ్‌నగర్, అనంతపురం లాగా ఇది ఎడారి ప్రాంతం కాదు. వర్షపాతం పుష్కలంగా వున్న ప్రాంతంలో పై రీచెస్‌లోనే చెరువులు గానీ, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు గానీ, అక్కడ వున్న రివెలెట్స్ మీద చిన్నచిన్న డ్యాముల వంటి ప్రత్యామ్నాయ పథకాలను చేపడతారా లేక నీరంతా క్రిందకు వచ్చాక, అమెరికాలో వున్న ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కన్నా మూడు రెట్ల ఎత్తుకు మేము నీళ్లు ఇస్తామని ప్రగల్భాలు పలికి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తారా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట) : అధ్యక్షా, ఇది తెలంగాణాకు సంబంధించినటువంటి పెద్ద ప్రాజెక్టు . ఈ ప్రాజెక్టు మూలంగా ఏడు జిల్లాలకు లాభం చేకూరుతుంది. మంత్రిగారిని కొన్ని విషయాలు

అడుగుతున్నాను. ఒకటి- ఈప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్‌కు ఎంత ఖర్చు అవుతుంది? రెండు-మీరు ఈ ప్రాజెక్టుకు పెట్టిన రూ. 38500 కోట్లలో పవర్‌కు అయ్యే ఖర్చు ఎస్టిమేషన్ కూడా వుందా? మూడు - మీరు ఇపిసి క్రింద ఈ ప్రాజెక్టును చేపడతామంటున్నారు, బేసిస్ ఆఫ్ ఎస్టిమేషన్ ఏమిటి? ఎస్టిమేషన్స్‌కు సంబంధించిన గైడ్ లైన్స్ ఏమిటి? నాలుగు- ఈరోజు అనేక ప్రాజెక్టుల ద్వారా ఇరిగేషన్ వస్తోంది. 20 లక్షల ఎకరాల ఆయకట్టు అడిషనల్‌గా వస్తుందని మీరంటున్నారు. ఓవర్ ల్యాపింగ్ ఏమైనా వున్నదా? ఆల్‌రెడీ ఇప్పటికే నిజాంసాగర్ ప్రాజెక్టులాంటి వాటి ద్వారా వస్తున్న ఇరిగేషన్‌ను కూడా దీంట్లో ఏమైనా జోడించారా? లేక ఆ 20 లక్షల ఎకరాలు అడిషనల్‌గా వుందా? ఐదు-ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్స్ ఏమిటి? అసలు ఈ ప్రాజెక్టు వస్తుందా రాదా? ఎన్ని సంవత్సరాలలో దీన్ని పూర్తి చేస్తారు? ఈరోజు మీరు కేటాయిస్తున్న రూ. 38500కోట్లలో పవర్ ఖర్చు కూడా ఇన్‌క్లూడ్ అయి వుందా? లేక ఈ ప్రాజెక్టు ఖర్చు రూ.50వేల కోట్లకు పెరుగుతుందా? క్లారిటీ ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్) : అధ్యక్షా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం ఈ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. 160 టియంసిలతో తెలంగాణాలోని ఏడు జిల్లాలకు సాగునీరిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం మొదలుపెట్టింది. రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయిన తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రిగారు/ప్రభుత్వం చాలా శ్రద్ధతో, చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టుకు జాతీయ గుర్తింపు ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణాలోని ఏడు జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి. దీనికి జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఈ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టి పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు ఎంత త్వరగా పూర్తయితే తెలంగాణా ప్రాంతం అంత సస్యశ్యామలం కావడానికి అవకాశం వుంది. కావున ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నాను.

(ఈదశలో టిడిపి సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని అడిగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎట్లా నర్సింహులుగారూ ! I have tried to accommodate some Members. I should restrict only to the Members on the list which we have already done. Then what you wanted me to do? There are certain procedures which we have to follow.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సిగ్నెటరీస్ లిస్టులో నాపేరు కూడా వుంది సార్. అందుకే అడుగుతున్నాను. అధ్యక్షులవారు దయచేసి ఆలోచన చేయాలి. నేను సిగ్నెటరీని కాబట్టే ఫస్ట్ నుంచీ చెయ్యి లేపుతున్నాను. అయినా కూడా తమరు కనికరించకపోతే బతికేది ఎలా సార్? ఈ విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి కదా, మీరు కూడా ఆలోచన చేయాలి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మొత్తం 20 సప్లిమెంటరీస్ వేశారు . మంత్రిగారు సమాధానం చెప్పేటపుడు మీరు కన్‌ఫ్యూజన్ కాకూడదు, మంత్రిగారు కన్‌ఫ్యూజన్ కాకూడదనే ఉద్దేశ్యంతో మనం రెస్ట్రిక్ట్ చేస్తున్నాం . ముందు అడిగిన ప్రశ్నలనే మిగతా సభ్యులు మళ్లీ అడుగుతున్నారు. మంత్రిగారు సమాధానం చెప్పిన తర్వాత మళ్లీ అప్పుడు అడగండని అంటున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః అధ్యక్షా, ఈ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు చెప్పారు. సంతోషం . తెలంగాణాలోని ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ మరియు రంగారెడ్డి ఈ ఏడు జిల్లాలలో 16 లక్షల ఎకరాలకు సాగునీటిని ఇవ్వడానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నామని ఆనాడు వారు చెప్పారు. జలయజ్ఞంలో దీనికంటె ఎక్కువ పని ఇంకేమి లేదు, చాలా పెద్ద ప్రాజెక్టును ఇస్తున్నాం, తెలంగాణా జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి, సాగునీటి సమస్య, తాగునీటి సమస్య పరిష్కారం అవుతాయి అని వారు ఆనాడు చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి మేము తెలుగుదేశం పార్టీ తరఫున ఆదిలాబాదు నుంచి హైదరాబాదు వరకు ఒక 20 రోజులు మేము పాదయాత్ర చేశాం . మేము నడిచాం సార్, ఇది మీకు కూడా తెలియాలి.

పొన్నాల లక్ష్మయ్యగారు తెలంగాణాకు చెందిన వ్యక్తి . ఆయన గత ఆరు సంవత్సరాలుగా ఇరిగేషన్ మంత్రిగా వున్నారు. ఏ ఒక్క ప్రాజెక్టైనా అమలులోకి వస్తుందో లేదో తెలియదు గానీ ఈ ప్రాజెక్టు వల్ల ఏడు జిల్లాలకు ఉపయోగం కలిగే అవకాశం వుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై ఆలోచన చేయాలి. రూ.700కోట్లు బడ్జెటులో పెట్టినట్లు చెబుతున్నారు. ఇప్పుడే రూ.40వేల కోట్లు కావాలి, మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పి రూ. 700కోట్లు బడ్జెటులో పెట్టారు, పరిస్థితి ఈవిధంగా వుంటే ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారు? ఇంకా 50, 60 ఏళ్ల నాటికి దీన్ని పూర్తి చేస్తారా? దయచేసి ముఖ్యమంత్రిగారు దీని పట్ల బాధ్యత తీసుకుని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఎక్కువ నిధులు ఇస్తే మంత్రిగారు చేయగలుగుతారు కాబట్టి . దయచేసి ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి వారే స్వయంగా ఇన్వాల్వ్ అయి ఈ ప్రాజెక్టు విషయాలు చెబితే తెలంగాణా ప్రజలు సంతోషపడడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం కనబడడం లేదు. ఈ ప్రాజెక్టు వస్తుందా రాదా? చేస్తారా చెయ్యరా? ముఖ్యమంత్రి రోశయ్యగారి ప్రతిపాదనలలో ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఉన్నట్లు కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారు దయచేసి సమాధానం చెబితే తెలంగాణాకు కొంత న్యాయం జరిగే అవకాశం వుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది వస్తుందనే నమ్మకమైతే లేదు. దయచేసి ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, మీరు గౌరవ సభ్యులకు అనుబంధ ప్రశ్నలు వేయడానికి సమయం ఇచ్చారు, వాటికి సమాధానం చెప్పడానికి నాకు కూడా సమయం ఇవ్వాలని కోరుతున్నాను. దాదాపు 12 మంది గౌరవ సభ్యులు దీని మీద ప్రశ్నలు అడిగారు. గౌరవనీయులు తుమ్మల నాగేశ్వరరావుగారు ఐదు విషయాల మీద క్లారిఫికేషన్ అడిగారు. రిజర్వాయర్ల గురించి అడిగారు. శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజ్- 20టియంసిల కెపాసిటీ, మేడారం ట్యాంకు-5.8టియంసిల కెపాసిటీ, మిడ్ మానేరు రిజర్వాయర్-25టియంసిల కెపాసిటీ, న్యూ ఆన్‌లైన రిజర్వాయర్లు ఆరు వున్నాయి, అనంతగిరి రిజర్వాయర్-1.7టియంసిలు, ఇమామాబాద్ రిజర్వాయర్ -1.5టియంసిలు, తడకపల్లి రిజర్వాయర్-1టియంసి, తిప్పారం రిజర్వాయర్-1టియంసి, పాములపర్తి రిజర్వాయర్-1టియంసి, చేవెళ్ల రిజర్వాయర్-3.5 టియంసిలు . ఇది ఫస్ట్ అనుబంధ ప్రశ్నకు సమాధానం . పవర్ గురించి అడిగారు. ఈ ప్రాజెక్టుకు కావలసిన పవర్ 3466 మెగావాట్లు, దీనికి దాదాపు 6525 మిలియన్ యూనిట్లు అవసరమని అంచనా వేయడం జరిగింది. ఏజన్సీ ఏదని అడిగారు. కేంద్రప్రభుత్వ సంస్థ అయిన వ్యాప్కో ద్వారానే డిపిఆర్ ఇవ్వమని ఇన్ ప్రిన్సిపుల్ అడిగాం . దీంట్లో మూడు రకాలుగా అంటే మొదలు ఒక రిపోర్టు, తర్వాత ఇంటెరిమ్ రిపోర్టు, తదనంతరం ఫైనల్ డిపిఆర్ కూడా ఇస్తారు.

లాస్ట్ ఇయర్ రూ. 800కోట్లు ఖర్చు పెట్టారు, ఏ రకంగా ఖర్చు పెట్టారని అడిగారు. నాదగ్గర అన్ని డీటెయిల్స్ వున్నాయి. ఈ 28 ప్యాకేజీలకు గాను రూ. 791.47కోట్లు అయింది.

ఉ.11.30

ఇందులో మోబిలైజేషన్ అడ్వాన్స్ క్రింద రూ.341 కోట్లు, ఇన్స్యూరెన్స్ క్రింద రూ.24.96 కోట్లు, ఒప్పందాల క్రింద, ఇన్వెస్టిగేషన్, సర్వే చేసిన దానికి రూ.422 కోట్లు, మిస్లేనియస్ ఎక్స్పెండిచర్ క్రింద రూ.2.88 కోట్లు మొత్తం రూ.791.47కోట్లు ఖర్చు కాబడింది. పనుల మేరకు, ఒప్పందాల మేరకు కేటాయించిన డబ్బుతో నిమిత్తం లేకుండా నిధులు చెల్లించబడతాయని తెలియచేస్తున్నాను. రత్నంగారి ప్రశ్నకు సమాధానంగా పైప్లైన్ పనులు మొదలు కాలేదు. 28 ప్యాకేజీలకు ఇన్వెస్టిగేషన్ హైడ్రలాజికల్ హెచ్పీస్ కంప్లీట్ అయ్యాయని చెప్పాను కాని పైప్లైన్ వస్తున్న మాట చెప్పలేదు.

దయాకర్గారు అడిగిన ప్రశ్నకు, రూ.800కోట్లకు సంబంధించి సమాధానంలోనే చెప్పడం జరిగింది. దానిలో మోబిలైజేషన్ క్రింద చిత్రీకరించి చేస్తున్నారు. గతంలో ఐదు శాతం ఉన్న మోబిలైజేషన్ అడ్వాన్స్ ఇప్పుడు ఈ ప్రభుత్వం జలయజ్ఞంలో ఒక శాతం, నాలుగు శాతంగా చేపట్టడం జరిగింది. ఇదంతా ఒక్క శాతం మాత్రమే కాని ఐదు శాతం కానేకాదు. గత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని చెప్పే సమాధానం . ఈ ప్రాజెక్టు కావాలని పాదయాత్ర చేశామన్నారు. చాలా సంతోషం . జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టు త్వరగా పూర్తి కావాలనే కోరిక ఇక్కడ ఉండే వారికే కాక రాష్ట్రంలో అందరికీ ఉంది. రాజశేఖర్ రెడ్డిగారు ఊహించిన విధంగా ఈ ప్రాజెక్టును చేవెళ్ల వరకు రూపకల్పన చేసి ఆచరణలో తెచ్చిన విధంగా చేశాము. గతంలో ఎవరూ ఆలోచన చేయలేదు. విజన్ 20-20లో ఈ ప్రాజెక్టు అంశం లేదు.

రమణగారు కరీంనగర్ ఫేజ్-1కు అంబేద్కర్ పేరు చేరిస్తే బాగుంటుందన్నారు. ఆ ప్రాధాన్యత తీసుకుంటాము. మల్లేష్గారు ఇది పాజిబులేనా అని అన్నారు. ఇది తప్పనిసరిగా పాజిబుల్, ఆ దిశగా ఈ ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేస్తుంది. నమ్మబలకవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేనే లేదు.

అక్బర్గారు 8 ప్రశ్నలు అడిగారు. టోటల్ ఆయకట్టు 16.4 లక్షల ఎకరాలు, ఏడు జిల్లాలు, వర్క్స్ మైథాస్కు జాయింట్ వెంచర్లలో ఉంది. ఇది 21 శాతం ఉన్నాయని, రూ.341 కోట్లని అన్నారు. ఇది వాస్తవం కాదు. The fate of Mobilisation Advance of Maytas is involved. దీని కోసం ఏమి లేదు. మోబిలైజేషన్ అడ్వాన్స్ విషయంలో this is a joint venture with other four partners. All are responsible individually and jointly. This is against the bank guarantee between 8-10%. It is not free. Bank guarantees are already taken and verified. అదే విధంగా స్టేటస్ ఆఫ్ ప్రాజెక్టుకు గురించి రిప్లైలో చెప్పాను. పవర్ రిక్వైర్డ్ 3364 అని చెప్పాను. పవర్ రిక్వైర్మెంట్ కూడా ఈ ప్రాజెక్టు కాస్ట్లో ఉంది. దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఏడు ప్రాజెక్టులలో ఇది కూడా ఒకటి. మొదటిసారిగా మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతం, వెనుకబడ్డ ప్రాంతానికి గోదావరి జలాలు తిరిగి రావాలనే ఉద్దేశ్యముతో చేవెళ్ల వరకు తెచ్చిన ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని గతంలో ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ విషయం గురించి రంగారెడ్డిగారు కూడా అడిగారు. అంతేకాక ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చి అలకేషన్ పెంచమంటున్నారు. పనులకు అనుగుణంగా పనులు పూర్తి చేసిన దానిని బట్టి నిధులు విడుదల ఉంటుందని తెలియచేస్తున్నాను.

గౌరవనీయులు జయప్రకాష్‌గారి ప్రశ్నకు సమాధానంగా ఓవర్‌ల్యాప్ లేదు. 11టిఎమ్‌సిలు, సుమారు 7 లక్షల ఎకరాలకు స్టెబిలైజేషన్ వస్తుందని, సుమారు 400 ఫీట్సుకు వెళుతుందని, 14 నగరాలకు డ్రింకింగ్ వాటర్ ఇస్తుందని తెలియ చేస్తున్నాను. ప్రపంచంలోనే సంపన్నమైన దేశం ఈ లిఫ్ట్ ఇరిగేషన్ చేస్తుందనే దానికి ఇది అసంబద్ధ పథకమని, ప్రగల్భాలు పలకవద్దని అన్నారు. నేను వారితో ఏకీభవించడం లేదు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో ఎఎమ్ఆర్‌పి వాటా 30 టిఎమ్‌సి నీరు అగైనెస్ట్ 11 టిఎమ్‌సి నీరు జంట నగరాలకు త్రాగునీటి అవసరాలకు, ఎఎమ్ఆర్‌పిలో 2.70లక్షల ఎకరాలకు ఇచ్చే దానిలో 428 టిఎమ్‌సిల నీటి ఎత్తిపోతల ద్వారా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే 11 టిఎమ్‌సిల కంటే కంపేర్ చేస్తే గుత్పా, అలీసాగర్‌లు ఆపరేషన్‌లో ఉన్నాయి. గతం రెండు సంవత్సరాలలో ఈ రెండు ప్రాజెక్టులతో రెండు పంటలకు నీళ్లిచ్చిన విషయాన్ని గుర్తు పెట్టుకోమని అంటున్నాను. తాడిపూడి, పుష్కర పాక్షికంగా 80వేల నుండి 85 వేల ఎకరాలకు ఎత్తిపోతల ద్వారా నీరు ఇచ్చే కార్యక్రమం, ఎఎమ్ఆర్‌పి 100 ఫీట్సు ఎత్తుకు నీళ్లు తోడిపోసే హైట్ ఉందని గుర్తు చేస్తున్నాను.

కిషన్ రెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా ఇపిసిలో , ఎస్టిమేట్సులో ఐబిఎమ్ కమిటీ ఉంటుంది. ఇది ప్రాథమికంగా అంచనా వేసిన దానిని పూర్తి స్థాయిలో పరిశీలించి డిపిఆర్ కంపేర్ చేసి ప్రాజెక్టు అంచనా విలువలు తయారు చేస్తారని తెలియచేస్తున్నాను. పత్రికలలో ఈ రోజు వచ్చిన విషయాన్ని ఉటంకించారు. ఓవర్‌ల్యాప్ అనేది ఎక్కడా లేదు. నేషనల్ ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే సమాధానం చెప్పాను.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి (నిర్మల్): ఓవర్‌ల్యాప్ లేదని అంటున్నారు, నేను ప్రూవ్ చేస్తాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ప్రూవ్ చేయవలసిన అవసరం లేదు. చెబితే ప్రభుత్వం సవరించి, ఇటువంటివి లేకుండా చేస్తుంది. నాకున్న సమాచారం మేరకు ఓవర్‌ల్యాప్ లేదు. ఉంటే **దయచేసి..........., దయచేసి..........., దయచేసి........... దయచేసి........... దయచేసి...........** ఓవర్‌ల్యాపింగ్ ఉంటే ఇవ్వండి. సవరిస్తాను. వివాదం అవసరం లేదు. ఉంటే చెప్పండి.

MR.DEPUTY SPEAKER: He has already agreed to it.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: భేషజాలు అవసరం లేదు. తప్పనిసరిగా అవసరమయితే సవరించడానికి, సమీక్షించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము. కిష్టారెడ్డిగారు త్వరగా చేయాలన్నారు. ఇప్పటికే టెండర్ ప్రాసెస్ ప్రక్రియ పూర్తి అయింది. ఇన్‌వెస్టిగేషన్ కంప్లీట్ అవుతుందనే దానిలో అన్నారు. నర్సింహులుగారు పాదయాత్ర గురించి ప్రస్తావించారు. రూ.700కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఇది ఎక్కువగా కేటాయించి త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆ దృష్టితో రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియ చేస్తున్నాను. మొట్టమొదట డిపిఆర్ హైడ్రాలజీ, మూడు డైరెక్టరేట్స్ అనుమతి లభించాయి. కొన్ని క్లియరెన్స్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కావలసిన అనుమతులు ధరఖాస్తులు అనుమతులను తీసుకుంది. జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రోశయ్యగారు ప్రత్యేకంగా ప్రధానమంత్రిగారికి, సంబందిత శాఖామంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి తెలియ చేస్తున్నాము.

MR.DEPUTY SPEAKER: If you want to convert this into a Short Discussion, we will do that. Otherwise, if so many Members bring pressure on the Chair, we cannot run the question hour like this. Minister has already answered to almost 20 supplementaries. I will permit only one.

ఉ 11.40

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వ్యాప్కోస్ ద్వారా డిపిఆర్ ద్వారా మేము ఇంటర్నల్ బెంచ్ మార్క్ నిర్ణయానికి వచ్చామని చెబుతున్నారు. వ్యాప్కోస్ ద్వారా తయారుచేయించిన టువంటి రిపోర్టును ఈ సభలో పెట్టగలుగుతారా? ఒక్కటే ఒక క్వొశ్చన్. ప్రభుత్వం ఏదైతే చేసిందో వ్యాప్కోస్ ద్వారా తయారుచేయించినటువంటి డిపిఆర్ రిపోర్టును సభ ముందు వుంచగలుగుతారా?

( అంతరాయం )

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఇ. దయాకరరావు చేతిలో వున్నటువంటి పేపర్స్‌ను సభలో విసిరేసి సభ నుండి బయటకు వెళ్లిపోయారు )

SRI AKBARUDDIN OWAISI: What is this Sir? Throwing papers and going away……. I have a strong objection. This is uncalled for. That is not correct. When we are having healthy debate and discussion, it is not right.

డా.కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు అక్బరుద్దీన్ గారు లేవనెత్తినటువంటి మాట కరెక్ట్. అది అంద రమూ చూస్తున్నాము. తమరు సభను రెగ్యులేట్ చేసే అవకాశం, క్వొశ్చన్ అవర్‌లో కూడా ఒకటికి రెండు క్వొశ్చ న్‌లు, ఇంకా సప్లిమెంటరీలు కూడా వేయడానికి అనుమతిస్తున్నారు. కానీ ఒక గౌరవ సభ్యుడు ఆ రకంగా ప్రవ ర్తించి, అది ఛైర్‌ను ధిక్కరించినట్లు వ్యవహరించడం అనేది ఏ మాత్రం కూడా గౌరవప్రదం కాదు. వారికి గౌరవం కాదు, వారి పార్టీకి గౌరవం కాదు, శాసన సభకు గౌరవం కాదు. సర్, చాలా ఓపికగా తమరు వుంటున్నారు. మేము కూడా ప్రభుత్వపక్షంగా సభను సజావుగా నడిపించుకొనేదానికే శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాము. కానీ కొన్ని సందర్భాలలో ఆ స్థాయి కూడా దాటిపోతుంది. సభ క్రమశిక్షణ లేకుండా కార్యక్రమాలు సవ్యంగా జరుపుకొ నేదానికి ఆస్కారం లేకుండా సవ్యంగా నడుచుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా అని ఆలోచన చేసి వచ్చే వారికి మాట్లాడే అవకాశమే లేకుండా అనేకమైనటువంటి విషయాలు జరుగుతున్నాయి. దీనికి ఏదో ఒక చోట పుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం వుంది. నేను ప్రభుత్వం తరపున మిత్రులు దయాకరరావు గారు ఎవరైతే అలా బిహేవ్ చేసి వెళ్లారో వారి చర్యను ఖండిస్తున్నాను. వారు వాలంటరీగా వారు తన ప్రవర్తన పట్ల విచారం వ్యక్తం చేస్తే గౌరవప్రదంగా వుంటుంది. లేదు, మరొక మిత్రులు ఎవరైనా కూడా సలహా చెబితే, వారికి దయచేసి సలహా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇది స్థితి దాటిపోతే, శ్రుతిమించిపోతే సభ నడిపించేదానికి కొన్ని కఠినమైన చర్యలు కూడా మీరు తీసుకోవాలి.

MR. DEPUTY SPEAKER : The issue here is ……….

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

Owaisi saab, please sit down. The issue here is, the Minister has to respond to all the supplementaries being raised by the Members. If you have 25-30 supplementaries, the

Minister also needs time to answer and it is going to be very elaborate. This is a very important issue and that is why I have allowed. There are so many Members from your own party to speak. I have no reason to believe why the Member acted that way when his own party man was speaking on this issue.

డా.నాగం జనార్థన రెడ్డి (నాగర్‌కర్నూల్)ః వారు కొద్దిగా ఉద్రేకానికి లోనయ్యారు. We regret for that.

MR. DEPUTY SPEAKER : We will leave it at that. They have expressed their regrets

SRI AKBARUDDIN OWAISI : Where is the Member Sir? He has thrown papers and went away.

MR. DEPUTY SPEAKER : Now we will leave it at that.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః గౌరవ మంత్రిగారు ఈ ప్రాజెక్టుకు వ్యాప్కోస్ ద్వారా డిపిఆర్ తయారు చేసి ఐబియంకు రిసీవ్ అయ్యాము, ఇంటర్నల్ బెంచ్ మార్క్సును నిర్ణయించామని చెప్పారు. ఆ యొక్క రిపోర్టును సభ ముందు వుంచగలుగుతారా?

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Dy. Speaker Sir, I would like to once again ask the Hon'ble Minister very clearly because, I do not think that the reply given by the Hon'ble Minister was proper. When we had asked about the power requirement for this project, if I am wrong I may be corrected, the Hon'ble Minister had given a reply stating that 3466 MW would be required. This is incorrect. Why I say this is because, for the total 24 lift irrigation projects in the State of A.P., the total requirement is 9682 MW and for this one project how can it be 3466 MW? O.K. fine Sir, if I have to go by what the Minister had said, I would like to know what is the total cost of production for 1 MW? For 1 MW, Rs. 8.40 crore is the requirement. When we go for this much of requirement, how many crores of thousands are required? If we see that, more than Rs.20,000 crore would be required for just power generation for the ongoing irrigation projects in the State. What is the programme that the State Government is having and what is our production? Why I say this is, the Government is giving free supply. Fine. Give free supply but the people who are paying are suffering for that. So, please take up policies, which would be benefiting the State.

Secondly, when I was going through the reply given by the Hon'ble Minister, I was surprised to see the total amount that was paid to Maytas and other agencies is Rs.103 crore and the total project worth, which has been allotted to Maytas is Rs.10373 crore. The total project cost of Metro train is Rs.12,000 crore. For Rs.12,000 crore, the bank account and the statement of the company was not supporting for this project. I would like to know how is this Rs. 10,000 crore worth of work has been given to Maytas. What is the support, which they have? It is nothing but misleading. I would also like to know as to when this project will be completed.

Last and most important, the Minister had stated in his reply that Rs.700 crore had already been spent on this project. I would like to know what was the budget approved in the budget estimates of the years 2008-2009 and 2009–2010 for this particular project? What was the budget sanctioned in the State budget and where has this amount gone? Has this budget been mentioned in the State budget or not? If mentioned, what was the total allocation for this project? I need to have a clear answer for this question.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, మోస్ట్ అన్‌ఫార్చునేట్ ఈ రోజు మంత్రిగారు అందరికీ సమాధానం చెప్పారు. నా క్వొశ్చన్‌కు సమాధానం చెప్పలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు అడగండి. Repeat your question.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి : స్పెసిఫిక్‌గా వారు సభ్యుల పేర్లు తీసుకుంటూ వారందరి క్వొశ్చన్స్‌కు ఆన్సర్ చేశారు. నా ఇష్యూలో ఏ ఒక్క దానికి కూడా వారు ఆన్సర్ చెయ్యలేదు. ఇప్పుడు ఓవర్‌ల్యాప్ లేదని అంటు న్నారు కదా. ఓవర్‌ల్యాప్‌ను నేను ప్రూవ్ చేయిస్తాను. ఆయకట్టులో ఒకవేళ ఓవర్‌ల్యాప్ లేదంటే నేను దేనికైనా సిద్ధముగా వున్నాను. వారిని కూడా ముందుకు రమ్మనమని చెప్పండి. ఈ రోజు ఖచ్చితంగా 16 లక్షల ఎకరాలు అంటున్నారు. 16 లక్షల ఎకరాలు కాదు సార్. ఒక్కొక్క స్కీం తీసుకోండి. స్కీం-వైజ్ డీటైల్స్ నా దగ్గర వున్నాయి. ప్రతి దగ్గర కూడా కనీసం 20 నుండి 30 శాతం ఓవర్‌ల్యాప్ వుంది. ఈరోజు ఎస్టిమేట్స్ విషయంలో కూడా, ఇంకొకటి EPC విషయంలో కూడా......

MR. DEPUTY SPEAKER : Bring those figures to the notice of the Minister. He will definitely have it examined.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి : ఈ రోజు కనీసం ఎస్టిమేట్స్‌కు బేస్ ఏమిటో కూడా చెప్పడం లేదు. ఎస్టిమే ట్స్‌కు బేస్ అన్నింటికంటే ముఖ్యం. ఈ రోజు ఈ పవర్ గురించి ఏదైతే చెబుతున్నారో 3,466 మెగావాట్స్ కరెంటు కావలసినటువంటి ఈ రోజు ఎంత అమౌంట్ కావాలి? ప్రభుత్వం భరిస్తుందని ఇంతకు ముందు చెప్పారు, కాబట్టి ఖచ్చితంగా దానికి కావలసినటువంటి అమౌంట్ రేపు రాబోయే బడ్జెట్‌లో ఎలా చేస్తున్నారా, లేదా? స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పాలి.

డా.యన్. జయప్రకాష్‌నారాయణ : అధ్యక్షా, మీ అనుమతితో రెండు నిర్దిష్టమైన బ్రీఫ్ క్వొశ్చన్స్. ఒకటి మంత్రిగారు చాలా స్పష్టంగా ఒక మాట చెప్పారు. మరి వారికి బ్రీఫింగ్ సరిగా వుందో, లేదో నాకు తెలియదు. అది వాస్తవమో, కాదో? దీనికి కావలసినటువంటి పవర్ జనరేషన్ కాస్ట్ కూడా ఈ 38,800 కోట్ల రూపాయ లలో కలిపి వుందని అన్నారు. ఇందాక ఆ మాట అన్నారు. I want a confirmation. ఎందుకంటే మీరు ఇందాక ఇచ్చిన దానిలో 341 కోట్ల రూపాయలలో కేవలం 1 శాతం మాత్రమే అడ్వాన్స్ ఇచ్చారు కాబట్టి రికార్డులో కాకుండా చెబుతున్నారు. అది కాదు, ఫస్ట్ ఆఫ్ ఆల్ దానికి వేరే ఎలొకేషన్ కావాలి. రెండవదేమంటే మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారమే 650 కోట్ల యూనిట్స్, దాదాపుగా 700 కోట్ల యూనిట్స్ ముఖ్యమంత్రి గారు, ప్రత్యే కంగా ఆర్థిక మంత్రిగారు గమనించాలి. సంవత్సరానికి ఒక్క ఈ పథకం కోసమే 16 లక్షల ఎకరాలకు ఖర్చు అయ్యేటట్లయితే యూనిట్‌కు 3 రూపాయలు అయినా యావరేజ్‌గా ఖర్చు అయ్యేట్లయితే, కొనుగోలుకు ఉత్పత్తి వ్యయం అయ్యేట్లయితే 2 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరమూ లిఫ్టింగ్ కాస్ట్ ఒక్క విద్యుత్ విని యోగానికే, ఈ పథకానికే అయితే అంటే ఎకరానికి 16 వేల రూపాయలు.

ఉ.11.50

మెయింటెనెన్స్ కాస్టు విషయానికొస్తే ఇది మామూలు గ్రావిటీ ఫ్లోతో వచ్చే స్కీము కాదు. ప్రెషర్ మెయిన్స్ ఉంటాయి. 1500 అడుగులు మనం లిఫ్టు చేయవలసిన అవసరం ఉంది. ఇవి చాలా పెద్ద మోటార్లు. వేలాది హార్స్ పవర్ కలిగిన మోటర్లు. మెయింటెనెన్స్ కావాలి, రీప్లేస్‌మెంట్ కావాలి. అది కనీసం మళ్లీ సంవత్సరానికి మరో రూ.2000 కోట్లు అవుతుంది. అంటే అధ్యక్షా, కేవలం ఈ ఒక్క పథకానికే ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా సంవత్సరానికి రూ.4000 కోట్లు నిర్వహణ కోసమని బడ్జెట్‌లో ప్రతి ఏడాది పెట్టడానికి సిద్ధంగా ఉన్నారా? మిగిలిన పథకాలతో కలిపితే అది బహుశా రూ.15000 కోట్లు అవుతుంది. దానికి బడ్జెట్ కేటాయింపులు ఏరకంగా చేస్తారో ఆలోచించకుండా చేసినట్లైతే రాష్ట్రానికి భయంకరమైన ద్రోహం చేసినట్లవుతుంది.

MR.DEPUTY SPEAKER : Single supplementary Venu Gopala Chary garu,

శ్రీ ఎస్.వేణు గోపాలాచారి(ముధోల్) : సార్, ప్రాణహితకు సిర్పూరు నియోజక వర్గంలో తుమ్మిడియెట్టి దగ్గర దివంగత ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు. అక్కడ ఇంత వరకూ సర్వే పనులు ప్రారంభించని మాట వాస్తవమా? వట్టివాగు, ర్యాలివాగు, గొల్లవాగు వంటి చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు, ఎస్ఆర్ఎస్పీ వరద కాలువ క్రింద 2 లక్షలు, నిజాంసాగర్ క్రింద 30 వేల ఎకరాలు కూడా ఇందులో చూపుతున్న మాట వాస్తవమా? 16 లక్షలకు బదులుగా హైదరాబాద్ తోవలో వచ్చే అన్నింటికి పారిశ్రామిక అవసరాలు తీరుస్తామని చెప్పి జీఓ కూడా ఇచ్చిన మాట వాస్తవమా స్పెసిఫిక్‌గా మంత్రి గారు చెప్పాలి. ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా మంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి : స్పీకర్ సార్, ఈ ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు చాలా ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్) : ప్రశ్నే సార్. ఎందుకంటే చేవెళ్ల చెల్లెమ్మకు దివంగత ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వరం ఇది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నేను ఒక్కటే అడుగుతున్నాను. 160 టిఎంసీల నీళ్లు ఎత్తిపోతల పథకం ద్వారా తెస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. దీంట్లో వ్యవసాయ రంగానికి ఎన్ని టిఎంసీల నీరు కేటాయిస్తున్నారు? పారిశ్రామిక రంగానికి ఎంత నీరు కేటాయిస్తున్నారు? త్రాగు నీటికి ఎంత నీరు కేటాయిస్తున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారూ,

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి : సార్, ఐబిఎం వాల్యూలో..... (మైకు కట్ చేయబడింది)

MR.DEPUTY SPEAKER : This is single supplementary. Yes, Minister garu……

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ డిపిఆర్ ఈ సభలో పెడతారా అన్నారు. డిపిఆర్ ఈ సభలో పెట్టాల్సిన అవసరం.......

(శ్రీఎనుముల రేవంత్ రెడ్డి చే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు ఇంతకు ముందే ఆ ప్రశ్న గురించి అడిగారు. కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇదేమీ సీక్రెట్ డాక్యుమెంటు కాదు. ఫైనల్ రిపోర్టు వచ్చిన తరువాత anybody can examine it. అక్బరుద్దీన్ గారు ఈ విషయంలో కొన్ని వివరాలు అడిగారు.

(శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు రాసి పంపించండి. The Minister will answer that.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ ఎత్తిపోతల పథకం కావలసిన పవర్ రిక్వైర్‌మెంట్..... the requirement is only for 90 days out of 365 days. This is during the flood season. The entire power generation whatever will come in an year, only ¼ of that will be used for this purpose. ఈ విషయంలో ట్రాన్స్‌కో, జెన్‌కోలతో సంప్రదించిన తరువాత వారి ఒప్పందం మేరకు, వారు ఒప్పుకున్న మేరకు రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టులకు అనుగుణంగా వీటికి విద్యుత్ సరఫరా చేస్తామనే విషయాన్ని ఇక్కడ నిర్ధారించిన తరువాతనే ఈ ప్రాజెక్టుకు విద్యుత్ సరఫరా చేయబడుతుందని వారికి తెలియచేస్తున్నాను. అదేవిధంగా మేటాస్ విషయంలో ఇక్కడ వివరాలన్నీ నేనిచ్చాను. నేను ఒక్కటే చెప్పాను. రెండు ఏజెన్సీలున్న జాయింట్ వెంచరు, మూడు ఏజెన్సీలున్న జాయింట్ వెంచరు, నాలుగు ఏజెన్సీలున్న జాయింట్ వెంచరు కూడా ఉన్నాయి. వీటన్నింటిలో మేటాస్‌కు ఎక్కడెక్కడైతే భాగస్వామ్యం ఉందో అది jointly and severely ఉంది. ఇది అందరికీ సంబంధించిన అంశం కాబట్టి ఇప్పటి వరకూ మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకున్న నేపథ్యంలో లేకుంటే ప్రాజెక్టు ఒప్పందాలు ఏర్పరచుకున్న నేపథ్యంలో బ్యాంకు గ్యారెంటీలు తీసుకున్న విషయాన్ని వారికి చెబుతున్నాను. బ్యాంకు గ్యారెంటీలు కూడా పార్ట్‌నర్స్ వద్ద నుంచి సక్రమంగా తీసుకున్నారనే విషయాన్ని చెబుతున్నాను. జాయింట్ వెంచర్ అనేది ఇంటర్నల్ మేటర్. As an entity, the Government has taken all precautions not to have any problem with the joint venture. That is a proof of it.

మహేశ్వర్ రెడ్డి గారు ఓవర్ ల్యాపింగ్ గురించి మరలా ప్రస్తావించారు. నా దృష్టికి రాలేదు. నా దగ్గర సమాచారం లేదు. వారి వద్ద ఉన్నట్లైతే తప్పనిసరిగా సరిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయదనేది మరొక్కసారి ధృవీకరిస్తున్నాను.

శ్రీ ఏ.మహేశ్వర్ రెడ్డి (మైకు లేకుండా) : దయచేసి సమాచారం లేదని చెప్పకండి. సమాచారం లేదని ఎందుకు చెబుతున్నారు? లేదు అని మాత్రం చెప్పకండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కూర్చోండి. Minister will examine it and give the information.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నా దగ్గరున్న సమాచారం మేరకు లేదని చెప్పాను. ఎవరి దగ్గరైనా సమాచారం ఉంటే తప్పనిసరిగా పరిశీలిస్తాము. వెనుకడుగు వేసేదే లేదు. తరువాత అక్బరుద్దీన్ గారు, జయప్రకాశ్ నారాయణ్ గారు ఈ ప్రాజెక్టుకు అవసరమైన పవర్ కాస్టు గురించి అడిగారు. నేను చెప్పిందేమిటంటే పవర్ సప్లైకు కావలసిన... .. .. upto the point of lifting the charges that are required to install the

power lines and the sub-stations, this cost is included. If it is misunderstood I am sorry. It is included. రూ.1010 కోట్లు విద్యుత్ సరఫరా నిమిత్తం ఈ ప్రాజెక్టుకు అంచనాలు వేయబడ్డాయి. కావలసిన టవర్ లైన్లకు గానీ, సబ్‌స్టేషన్లకు గానీ ఇందులో పొందు పరచబడిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే విధంగా సంవత్సరంవారీగా ఖర్చు గురించి అడిగారు. దీంట్లో 2008-09 లో రూ.260 కోట్లు బడ్జెట్ కేటాయిస్తే రూ.231.40 కోట్లు ఖర్చు చేయబడింది. అదే విధంగా 2009-10 లో రూ. 600 కోట్లు కేటాయించబడితే రూ.560 కోట్లు ఖర్చు చేయబడింది. టోటల్ ఎక్స్‌పెండిచర్ బడ్జెట్‌లో రూ.860 కోట్లు కేటాయిస్తే ఇప్పటి వరకూ రూ.791 కోట్లు ఖర్చు చేశారనే విషయాన్ని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. పెండింగ్ బిల్లులు 117 ఉన్నాయి. ఈ సంవత్సరం రూ.700 కోట్లు కేటాయించబడింది. ఇది ఖర్చుకు అనుగుణంగా నిధులు విడుదల చేసే రీతిలో కేటాయింపులతో నిమిత్తం లేకుండా చేసే కార్యక్రమం ఉంటుంది. అందు కోసం ఎవరికీ అనుమానాలు ఉండవలసిన అవసరం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. బడ్జెట్ ఎలకేషన్ గురించి జయ ప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ, 6500 మిలియన్ యూనిట్లకు రూ.2000 కోట్లు అవసరమనే విషయాన్ని దృష్టికి తీసుకు వచ్చారు. ఒక్కొక్క ఎకరాకు ఎంత ఖర్చు అవుతుందో నా దగ్గర పూర్తి వివరాలున్నాయి. కావాలంటే నేను పంపిస్తాను. అన్ని లిఫ్టు ఇరిగేషన్లు వారీగా ఉన్నాయి. వాటికి వాటర్ ఎలకేషన్ గురించి రేవంత్ రెడ్డి గారు అడిగారు.

(శ్రీ ఎం.నర్సింహులు చే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నర్సింహులు గారూ, that is not proper కూర్చోండి. There are so many members who have asked supplementaries and the Minister has responded. కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వాటర్ ఎలకేషన్ గురించి పూర్తి వివరాలు నేను వారికి పంపిస్తాను. ఎందుకంటే నాకు గుర్తున్నంత వరకు 30 టిఎంసీలు జంట నగరాలకు తాగు నీటి కొరకు, అదే విధంగా మొత్తం వాటర్‌లో 10 శాతం త్రాగు నీటి అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు కూడా ప్రతి ప్రాజెక్టులో మాదిరిగానే ఇందులో కూడా కేటాయించ బడిందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. వేణుగోపాలచారి గారు అడిగిన ప్రశ్న నేను పూర్తిగా వినలేదు. రికార్డుల నుంచి తీసుకొని వారికి సమాధానం పంపిస్తాను. ఎందుకంటే నేను ప్రతి ఐటమ్ కూడా రాసుకున్నాను. తరువాత బడ్జెట్ ఎలకేషన్ గురించి అడిగిన విషయంలో తప్పనిసరిగా ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన రీతిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో...... ఇక్కడ ఇంకో ప్రత్యేక అంశం ఉంది. ఈ ప్రాజెక్టు ప్రధాన మంత్రి గారి ప్యాకేజీ క్రింద ఉన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

వాటర్ ఎలకేషన్ ఈ విధంగా ఉంది. 123.5 టిఎంసీలు సాగు నీటి అవసరాలకు, 30 టిఎంసీలు హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు, ఎన్‌రూట్ విలేజేస్ ఏవైతే ఉన్నాయో గ్రామీణ ప్రాంతాలలో 10 టిఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు 16 టిఎంసీలు ఈ రకంగా వాటర్ కేటాయింపులు ఉన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ విషయంలో ఈ ప్రాజెక్టు ఇప్పటికే ప్రధాన మంత్రి గారి ప్యాకేజీలో ఉంది. In-principle clearance త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. తరువాత అన్ని అనుమతులు తీసుకొని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు ప్రధాన మంత్రి ప్యాకేజీలో ఉన్న కారణంగా ఉన్న 88 మండలాల్లో దాదాపు 38 మండలాలు గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇది డిపిఎపి క్రింద గిరిజన విభాగానికి సంబంధించిన దాంట్లో కేంద్ర ప్రభుత్వం సత్వర సాగు నీటి ప్రయోజన పథకం క్రింద ఇచ్చే 90 శాతం

నిధులు ఏవైతే ఉన్నాయో అవి దీనికి కూడా వర్తిస్తాయి. ఈ రకంగా ఒక వైపు ప్రధాన మంత్రి ప్యాకేజీ క్రింద అధిక నిధులు అనగా దాదాపు రూ.20 వేల కోట్లు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుమతులు వచ్చిన తరువాత జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి, ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎస్.వేణు గోపాలచారి, శ్రీ ఎం.నర్సింహులు, శ్రీ ఏ.రేవంత్‌రెడ్డిలచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER : We will leave it. Any other supplementaries, the Minister will send it in writing. Let's go to the next question.

(INTERRUPTIONS)

We will leave it at that. Any other supplementaries, the Minister will send it in writing. Let us go on to the next question. Yes, Q.No. 2108 Minister for Home………..

మ.12.00

(టి.డి.పి సభ్యులు మరియు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ నుంచి అంతరాయం)

MR.DY.SPEAKER: Minister Garu, Members are asking about the estimated time for the completion of the projects and the projections for that?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః సార్, ఇప్పటి వరకు ఏర్పరచుకున్న ఒప్పందాల మేరకు ఇరవై ఎనిమిది ప్యాకేజీలున్నాయి. నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలనే ఒప్పందం ఉన్నది. దీనికి సంబంధించిన వివరాలను సభ్యులు కావాలంటే నేను పంపిస్తాను.

MR.AKBARUDDIN OWAISI: Sir…

MR.DY.SPEAKER: Akbaruddin Owaisi Garu! you have raised that issue before the House many times and Government is seized of the matter.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi, Chandrayangutta Constituency): ڈپٹی اسپیکر صاحب! ایک کل جماعتی وفد دہلی جا کر وزیر اعظم اور متعلقہ مرکزی منسٹر سے ملاقات کرسکتا ہے، تا کہ اس پرانہتا۔چیویلا پراجیکٹ کو ایک National Project کے طور پر take-up کرنے کی گزارش کی جاسکے، اس لئے کہ یہ ایک عظیم الشان اور بڑا پراجیکٹ ہے۔ اس سلسلہ میں چیف منسٹر صاحب respond کرسکتے ہیں۔

MR.DY.SPEAKER: You have made your demand. Please sit down. Please sit down.

డా.కె. రోశయ్యః అధ్యక్షా, ప్రయత్నం లోపం లేకుండా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అన్ని పార్టీల సభ్యులం కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రిగారిని కలిసి అడుగుదామంటే తప్పేం కాదు. దానికి ప్రభుత్వం సిద్ధంగా

ఉన్నది. ఎప్పుడు అప్రాప్రియేట్‌గా ఉంటుందో ఆలోచన చేసి వారి దగ్గం టైం కూడా తీసుకొని మనం వెళ్లి స్పెసిఫిక్‌గా వారి దగ్గర ప్రజెంట్ చేయవలసిన కేసుకు సంబంధించి ముందుగానే ఇక్కడ చర్చించుకొని వెళ్లడానికి మాకు ఎలాంటి ఆభ్యంతరం లేదు.

## నెల్లూరులోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలీసు స్టేషన్లు

ప్రశ్న నెం.203(2108)

సర్వశ్రీఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు రూరల్), ఎం. మహీధర్ రెడ్డి, జి. రవికుమార్(అద్దంకి), ఎం. చంద్రశేఖర్ రెడ్డి(వెంకటగిరి), ఎం.ఉగ్రనరసింహా రెడ్డి(కనిగిరి), కె. వెంకటరామిరెడ్డి(ధర్మవరం), ఎం. శ్రీధర కృష్ణారెడ్డి(నెల్లూరు సిటీ) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పట్టణ జనాభా పెరుగుతున్న దామాషాలో నేరాలు పెరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి

వచ్చిందా ;

ఆ) అయితే, నెల్లూరు పట్టణ, గ్రామ ప్రాంతాలలోని నేరాలను, దొంగతనాలను, హత్యలను నివారించడానికి పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయడానికి చర్యలను తీసుకుంటున్నదా?

**హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత ):**

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, ప్రథమ మహిళా హోం మంత్రిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సంక్లిష్ట పరిస్థితులను సమన్వయపరుస్తూ ముళ్ల కిరీటాన్ని మనోధైర్యంతో మోస్తూ సవాళ్లకే సవాలుగా ఏటికి ఎదురీడుతూ మన ప్రియతమ నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి మాట నిలబెట్టడానికి , పోలీస్ శాఖలో ఎన్నో మార్పులకు నాంది పలికిన హోం మంత్రిగార్కి, ఆమె చేస్తున్న ప్రయత్నానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయినా రక్షణ లేని వ్యవస్థగా ఆర్థికంగా ఎదిగిన ఓటిగుండెతో సమానమన్నది మనకందరికీ తెలిసిందే. అదే విధంగా, పతనమైన సామ్రాజ్యాలు గాని, ప్రభుత్వాలు గాని పోలీసు శాఖ యొక్క మితిమీరిన జోక్యం గాని కనీస

చర్యలు, లోపాల వల్ల గాని పతనమయ్యాయనే నగ్న సత్యం కూడా మనకు తెలుసు. ఇందుకు గత ప్రభుత్వాల పనితీరే కారణమని తెలియజేస్తున్నాను.

నెల్లూరు జిల్లాలో ఉన్న జనాభాను బట్టి ప్రాంతాన్ని చాలా విస్తరిస్తున్న పరిస్థితి ఉన్నది. దానికి మన పోలీసు వ్యవస్థ యొక్క సేవలు సరిపోవడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అంత సుధీర్ఘమైన క్వశ్చన్ అడిగితే మంత్రిగారికి కూడా గుర్తుండాలి కదా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః సార్, మంత్రిగారు సుధీర్ఘమైన ఎక్సర్‌సైజే చేస్తున్నారు. ఒక మహిళ పోలీసు వ్యవస్థను చాలా పటిష్టంగా నిర్వహించగలదనే ముద్ర ఆమె వేసింది కాబట్టి సుధీర్ఘమైన ప్రశ్న వేస్తున్నాను.

ప్రజల నుంచి చాలా అభ్యంతరాలు వస్తున్నాయి. పట్టణాలలో చాలా కాలనీలు ఉన్నాయి. అదే విధంగా శివారు ప్రాంతాలు ఉన్నాయి. అక్కడ ఏమైనా సంఘటన జరిగితే అక్కడికి పోలీసుశాఖ వారు చేరుకునే సరికే సమయం మించిపోయే పరిస్థితి.

నెల్లూరు జిల్లాలో గత నాలుగు సంవత్సరాలకన్నా ఇప్పుడు క్రైం రేటు తగ్గింది. మనం వాస్తవాన్ని ఒప్పుకోవాలి. దానికి మన పోలీసు శాఖ చేసే ప్రయత్నమేనని నేను భావిస్తున్నాను. అయితే, ఆలస్యాల వల్ల నేరస్థుల యొక్క ఆనవాళ్లు చెదిరిపోయే పరిస్థితులు ఉన్నాయి. అరపై చోరీలు జరిగితే ఆరు కూడా రికవరీ చేయలేని పరిస్థితులు ఉన్నాయి. శివారు ప్రాంతాలలో డాబాలు ఎక్కువగా ఉండటం వల్ల డాబాలలో మద్యాన్ని సేవించి వాళ్లు చేసే అత్యాచారాలు ఎన్నని చెప్పలేము. వాటి వల్ల ప్రజా జీవనం కూడా చాలా ఇబ్బంది పడుతున్నది. 2009 సంవత్సరంలో నెల్లూరు పట్టణంలోనే కోటి రూపాయల బంగారం పోయింది. Still it was not recovered. అదే విధంగా ముక్కుపచ్చలారని చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్న రౌడీలు........ (మైకు కట్ అయింది)

MR.DY.SPEAKER: Yes, that is enough. Please sit down.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(మైకు లేకుండా)ః అసలు అమ్మగారిని క్వశ్చన్ కూడా అడగలేదండీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు ఇందాకే క్వశ్చన్‌లోకి వచ్చానని చెప్పారు.

శ్రీ ఆనం వివేకానందరెడిః ముఖ్యంగా, కృష్ణపట్నం నుంచి వచ్చే పవర్ ప్రాజెక్టుల వల్ల నెల్లూరు నగరం చాలా విస్తీర్ణంగా మారింది. రాష్ట్రంలో ల్యాండు మాఫియా అనేది చాలా ఎక్కువగా ఉన్నది. ఇది అక్కడి పోలీసు వ్యవస్థ దృష్టికే పోవడం లేదు. ల్యాండు మాఫీయాలే కూర్చొని మధ్యస్తాలు చేయడం ..........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు లోకల్‌గా రివ్యూలు చేయించండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అందుకే వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కొత్తగా నెల్లూరు నగరానికి పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? అదే విధంగా, క్రైం నివారణను బలోపేతం చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? కూలిపోయేందుకు సిద్దంగా ఉన్న పోలీసు స్టేషన్‌లను

మరమ్మత్తులు చేయాలనే విషయం కూడా వాస్తవమేనా? పోలీసులు నేరస్థులను గుర్తించడానికి అవసరమైన ఆధునిక పరికరాలు, సాంకేతిక సిబ్బందిని, పోలీసు క్రైం వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త రిక్రూట్‌మెంటు ఏమైనా జరిగిందా?

అదే విధంగా, ట్రాఫిక్ కూడా చాలా ఎక్కువైనది. అటువంటి ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసు హెడ్‌కానిస్టేబుళ్లకు మోటార్ సైకిళ్లు, ట్రాఫిక్‌లో ఉండే పోలీసులకు మాస్కులు, వారికి జీపులు ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. అంతే కాకుండా, నూతనంగా ఎస్.ఐలను, సి.ఐలను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబిత (హోంశాఖామంత్రి): అధ్యక్షా, పోలీసు శాఖ బాగా పని చేస్తుందని ఒక పక్క అభినందిస్తూ, పోలీసు శాఖలో ఉన్న లోటుపాట్లను ఎత్తిచూపిన గౌరవ శాసన సభ్యులకు ధన్యవాదాలు. నెల్లూరు పట్టణం పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందుతూ, దానికి సంబంధించి ఉన్నంత వరకు చుట్టు ప్రక్కల నగరం బాగా విస్తరణ జరుగుతున్నది. 2001 సంవత్సరం రెవెన్యూ లెక్కల ప్రకారం జిల్లా జనాభా ఇరవై ఆరు లక్షలుంటే ఇప్పుడు ఇరవై తొమ్మిది లక్షలకు జనాభా పెరగడం జరిగింది. టౌన్‌కు సంబంధించి 2001 సంవత్సరంలో 4 లక్షల 5 వేల జనాభా ఉంటే ఇప్పుడు 5 లక్షల 20 వేల జనాభా పెరిగిందంటే దాదాపుగా సంవత్సరానికి 12 శాతం జనాభా పెరిగినట్లు.

మ. 12.10

పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకుని ఇప్పటికే అక్కడ ఆరు పోలీస్ స్టేషన్స్‌ను పనిచేయడం జరుగుతోంది. నెల్లూరు టౌన్‌లో ఐతే శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ఆరు పోలీస్ స్టేషన్లు, క్రైమ్స్‌కు సంబంధించి మరో ఆరు పోలీస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. అలాగే నెల్లూరు టౌన్‌లో ట్రాఫిక్ బాగా పెరుగుతున్న దని గౌరవ శాసనసభ్యులు చెప్పినట్టుగా, పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో వుంచుకుని ప్రత్యేకంగా ట్రాఫిక్ వ్యవ స్థను క్రమబద్ధీకరించేందుకు మాత్రమే రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను అక్కడ పనిచేస్తున్నాయి. అంటే మొత్తం నెల్లూరు టౌన్‌కు సంబంధించి ఆరు క్రైమ్స్‌కు సంబంధించి, లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేయడానికి ఆరు పోలీస్ స్టేషన్స్, రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌తో పాటు మరొక సిటి క్రైమ్ పోలీస్ స్టేషన్, మరొక మహిళా పోలీస్ స్టేషన్ కేవలం నెల్లూరు టౌన్‌కు సంబంధించి మాత్రమే పనిచేస్తున్నాయి.

వీటితోపాటు మరొ రెండు క్రొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం మంజూరు ఇవ్వడం జరి గింది. అందులో ఒకటి కృష్ణపట్నం నందు మరొకటి దుగ్గిరాజపట్నంనందు పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు మంజూరు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, దుగ్గిరాజపట్నంకు దగ్గరలో తీరప్రాంతం వుంది కాబట్టి అక్కడ ప్రత్యేకంగా ఒక మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు మంజూరు ఇవ్వడం జరిగింది. దానితోపాటు, పెరుగుతున్న జనాభాకు అనుగు ణంగా పోలీస్ స్టేషన్స్‌ను (స్ట్రెంథెన్) బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం గమనించడం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో వుంచుకుని, ఈ పోలీస్ స్టేషన్స్‌ను స్ట్రెంథెన్ చేయడానికి ప్రయత్నంచేస్తున్నదాంట్లోనే గౌరవ దివంగత ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు గతంలో పోలీస్ శాఖకు దాదాపు 35,000 సిబ్బందిని రిక్రూట్ చేసుకునే అవకాశం కల్పించారు. దాంట్లో భాగంగానే రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్స్‌ను బలో పేతం చేసి, క్రైమ్స్‌ను కంట్రోల్ చేయాలనే ఆలోచనతో చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి 749 మంది అదనపు సిబ్బందికి గత రెండు సంవత్సరాల కాలంలో అనుమతిని మంజూ

రుచేయడం జరిగింది. అందులో అడిషినల్ ఎస్పీ క్యాడర్‌లో ఒకరు, డి.ఎస్పీ క్యాడర్‌లో ఒకరు, ఇన్‌స్పెక్టర్స్ 19, సబ్ ఇన్‌స్పెక్టర్స్ 44, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్స్ 72, హెడ్ కానిస్టెబుల్స్ 144, పోలీస్ కానిస్టెబుల్స్ 468 మరియు ఎ.ఆర్. కానిస్టెబుల్స్ 372, మొత్తం 749 మంది సిబ్బందిని వివిధ క్యాడర్లలో అదనంగా నెల్లూరు జిల్లాకు ఈ విధంగా మంజూరు చేసి, నెల్లూరు టౌన్ మరియు జిల్లాలో క్రైమ్స్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఈరోజున అదనపు సిబ్బందితో రాష్ట్రంలో నేరాలు ఎక్కడైతే ఎక్కువగా పెరుగు తున్నాయో, అటువంటిచోట దృష్టిని కేంద్రికరించి వాటిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మరీ ముఖ్యంగా ల్యాండ్ మాఫియా ఇంకేరకమైన క్రైమ్ జరిగినా కూడా పోలీస్ శాఖ తరుపున నేరం చేసిన వాళ్లపైన కఠినంగా వ్యవహరించి, వాళ్లను శిక్షించడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఒక మాట మాట్లాడుతానని మరొకసారి గౌరవ సభ్యులు, శ్రీ ఆనం వివేకానందరెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నించారు.)

MR.DEPUTY SPEAKER: You can have a separate discussion on that with the Minister. Next Question No. 204 (1743), Minister for Panchayat Raj.

## వరంగల్ జిల్లాలో పంచాయితీ భవనాలు

ప్రశ్న నెం. : 204 (1743)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి, (భూపాలపల్లి )–గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు లేని విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వరంగల్ జిల్లాలో గుర్తించిన అట్టి పంచాయతీల సంఖ్య ఎంత;

ఇ) ఆ జిల్లాలోని పంచాయతీ కార్యాలయాలకు స్వంత భవనాలను నిర్మించడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సమాధానం (శ్రీ బొత్స సత్యనారాయణ):**

అ) అవునండి. రాష్ట్రంలో 5103 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు లేవు.

ఆ) వరంగల్ జిల్లాలో 1014 గ్రామ పంచాయతీలకు గాను 84 గ్రామ పంచాయతీలకు స్వంత భవ నాలు లేవు.

ఇ) నిధుల లభ్యత ఆధారంగా, భవనాల నిర్మాణాన్ని దశల వారీగా చేపట్టడమవుతుంది.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వరంగల్ జిల్లాలో 84 గ్రామ పంచాయతీ లకు స్వంత భవనాలు లేవని తెలిపారు. అలాగే రాష్ట్రం మొత్తంలో 5103 గ్రామ పంచాయతీలకు స్వంత భవ నాలు లేవని కూడా మంత్రిగారు చెప్పారు. కానీ, ఈరోజున గ్రామ పంచాయతీలకు స్వంత భవనం లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం. ఎందుకంటే, గ్రామంలో గ్రామ సభ జరుపుకోవాలన్నా లేకపోతే ఏదేని ప్రభుత్వ కార్యక్రమం గ్రామంలో జరుపుకోవాలన్నా గ్రామ పంచాయతీ భవనం తప్పకుండా వుండాల్సినటువంటి అవ సరం వుంది. అట్లాగే నిధులు లభ్యత ఆధారంగా, భవనాల నిర్మాణాన్ని దశల వారీగా చేపడతామని మంత్రి

గారు చెప్పడం జరిగింది. దీన్ని టాప్ ప్రియారిటీగా తీసుకోవాల్సినటువంటి అంశం. ఎందుకంటే, గ్రామంలో గ్రామ పంచాయతీకి కనీసం స్వంతంగా భవనం లేకపోవడమనేది సరైంది కాదు. అదేవిధంగా ఈరోజున మీద్వారా నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చే మరొక ప్రధానమైన అంశం ఏమిటంటే, ఈరోజున గ్రామ ఐక్య సంఘాలు కూడా ప్రతి గ్రామంలో చాలా మెరుగ్గా పనిచేస్తున్నాయి. కాబట్టి అదే గ్రామ పంచాయతీ భవనాల్లో క్రొత్తగా నిర్మించేవాటి దగ్గర గ్రామ ఐక్య సంఘాలకు కూడా ఒక భవనాన్ని నిర్మించే అవసరాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఈరోజున గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలు కూడా స్థలాలు లేని కారణాన పనిచేయలేనటువంటి పరిస్థితి వుంది. కాబట్టి, అలాంటి అంగన్‌వాడికేంద్రాలకు కూడా స్థలాన్ని సేకరించి భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేసి, వాటి ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించినట్లైతే బాగుంటుందనేది నా అభిప్రాయం.

కావున, తక్షణమే రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు మాండేటరీలాగ భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్థిష్టమైనటువంటి కాలవ్యవధిలో పూర్తిచేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీకి స్వంత భవనం వుండాలనేది ప్రభుత్వం తాలూకు ఆలోచన మరియు ఉద్దేశం. ఎందుకంటే, గ్రామ స్థాయిలో జరుగుతున్నటువంటి మొత్తం ప్రభుత్వ కార్యక్రమాలనన్నింటిని సమీక్షించేది గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయమే కాబట్టి అక్కడ గ్రామ పంచాయతీకి స్వంత భవనం వుండాలనేది ప్రభుత్వం ఆలోచన. ఆ అవసరాన్ని అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించిందనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా రాష్ట్రం మొత్తంలో 21,808 గ్రామ పంచాయతీలుంటే, అందులో 16,705 గ్రామ పంచాయతీలకే స్వంత భవనాలున్నాయి. ఇంకా 5,103 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు లేవనే విషయాన్ని కూడా నేను సభకు తెలియజేశాను. గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు అవసరమనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించి ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న ''జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'' ద్వారా గ్రామంలో పంచాయతీ భవనాన్ని కూడా నిర్మించుకునే వీలు కల్పిస్తూ, ఇప్పటికే ప్రధానమైన నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం పంపడం జరిగింది. అందులో భాగంగానే గ్రామ పంచాయతీకి స్వంత భవనం లేనిచోట క్రొత్తగా భవనాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో, ప్రతిపాదనలు పంపమని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత జిల్లా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు పంపడం జరిగింది. అందు నిమిత్తం రూ.510.00 కోట్లకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధంచేసిందనే విషయాన్ని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడిప్పుడే, జిల్లాల నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. మా శాఖ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన డిజైన్ కూడా తయారు చేయడం జరిగింది. పది లక్షల రూపాయల ఖర్చుతో ఒక రకమైన బిల్డింగ్‌ను, పన్నెండు లక్షల యాభై వేల రూపాయల ఖర్చుతో ఇంకో రకమైన బిల్డింగ్‌ను నిర్మించే విధంగా డిజైన్ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన విషయంలో గౌరవ సభ్యులు ఇంకో విషయాన్ని కూడా ప్రస్తావించడం జరిగింది. ఏమిటంటే, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు, మహిళా సంఘాలకు కూడా క్రొత్తగా నిర్మించే గ్రామ పంచాయతీ భవనంలో ఒక్కొక్క గదిని కేటాయిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. దానికి అనుగుణంగానే ప్రభుత్వం క్రొత్తగా నిర్మించే గ్రామ పంచాయతీ భవనంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు, మహిళా సంఘాలకు, గ్రామ సమైక్య సంఘాలకు ఒక్కొ

గదిని కేటాయించేందుకు వీలుగానే భవన నిర్మాణాన్ని చేపట్టే డిజైన్‌లో చేర్చడం జరిగిందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగానే మీద్వారా గౌరవ సభ్యులందరికి కూడా తెలియజేసేదేమిటంటే, ఇప్పటికే ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది కాబట్టి ఎక్కడైతే, మీ, మీ నియోజకవర్గాల్లో మీ దృష్టికి వచ్చినటువంటి గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు లేని విషయాన్ని గానీ, లేదా ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం వుండి పూర్తిగా పాడైపోయి నివాసయోగ్యం లేని గ్రామ పంచాయతీ భవనాలను తొలగించి వాటి స్థానాల్లో క్రొత్త భవనాలను నిర్మించేందుకు గానీ, ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనం ఒకే గదిలో వుండి, మరొ రెండు, మూడు గదులను క్రొత్తగా నిర్మించేందుకు అవసరమున్నచోట్ల, గతంలో "ఫుడ్ ఫర్ వర్క్" ప్రోగ్రామ్‌లో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనపు మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి జిల్లా డి.పి.ఓ. ద్వారా గానీ, లేదా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. ద్వారా గానీ పంపినట్లైతే, ప్రతి గ్రామ పంచాయతీకి స్వంత భవనం వుండాలనే ప్రభుత్వ ఆలోచన వుంది కాబట్టి వాటినన్నింటిని పరిశీలించిన మీదట, ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని కూడా తమరి ద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. త్వరగా గౌరవ సభ్యుల నుంచి ప్రతిపాదనలు వస్తే, వాటినన్నింటిని కన్‌సాలిడేట్ చేసి, మరో రెండు, మూడు నెలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించే ఆలోచనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం . 205 (2132)

MR.DEPUTY SPEAKER: Question No. 205 (2132) is postponed at the request of the Member.

Question No. 206 (1838) – Minister for Major and Medium Irrigation.

## ఎఐబిపి చేపట్టిన ప్రాజెక్టులు

ప్రశ్న నెం .206 **(1838)**

Sarvasri Dr.Nagam Janardhan Reddy, D.Narendra Kumar (Ponnuru), Payyavula Keshav (Uravakonda), B.Durga Prasad Rao (Guduru), Ch.Vijaya Ramana Rao (Peddapalli)- Will the Hon'ble Minister for Major and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that the State Government is lagging behind in creation of new ayacut by 1.40 lakh hectares during 2008-2009 under AIBP as per norms of the Union Government;
b) the projects taken up by AIBP;
c) the estimated expenditure for each project, funds sanctioned ayacut and project-wise progress along with target;
d) whether any new proposals have further been submitted; and
e) if so, the details thereof?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) Yes, sir.

b) Total number of projects taken up under AIBP since inception are 33. The details are enclosed as Annexure. (అనుబంధం-2 )

c) The estimated expenditure for each project, funds sanctioned ayacut and project-wise progress along with target are enclosed as Annexure. (అనుబంధం-2 )

d) Two new proposals have been submitted viz., (1) Krishna Delta Modernisation and (2) K.L.Rao Pulichintala Project.

e) Krishna Delta Modernisation at a cost of Rs.2411.25 Cr and KL Rao Pulichintala Project at Rs.1273.25 Cr are posed under AI BP with a target of stabilization of Krishna Delta Ayacut of 5.75 Lakh Ha of Annual Irrigation / 4.22 Lakh Ha (CCA).

* * *

MR.DEPUTY SPEAKER: From the T.D.P. only one person is allowed to speak.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: స్పీకర్ సార్, మంత్రిగారిని మేము స్పష్టంగా అడిగాం. ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎఐబిపి క్రింద 2008-09వ సంవత్సరంలో 1.40 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టును ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మందకొడిగా వుందన్న విషయం వాస్తవమేనా, అని మేమడిగితే, ఆయన గారు ఎఐబిపి క్రింద మొదలైనప్పటి నుంచి మొత్తం ఇప్పటిదాక ఎన్ని ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందనే వివరాలను తెలియజేయడం జరిగింది. ఏ యే సంవత్సరం ఏ ఏ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టింది. ఆ చేపట్టిన ప్రాజెక్టుల్లో ఎన్ని కంప్లీట్ చేశారు, ఇంకా ఎన్ని కంప్లీట్ చేయవలసి వున్నదనేటటువంటి స్పష్టమైన వివరాలు మంత్రిగారి సమాధానంలో లేవు. ఇంకొక విషయం ఏ ప్రాజెక్టుకు ఎంత మొత్తంలో నిధులు కేటాయించారు, కేటాయించిన నిధుల్లో ఎంత మొత్తాన్ని విడుదల చేశారనేటటువంటి వివరాలను కూడా మంత్రిగారు వారిచ్చిన సమాధానంలో తెలియజేయలేదు.

మంత్రిగారి సమాధానాన్ని చూసినట్లైతే, జలయజ్ఞంలో ప్రభుత్వ తీరు ఏమిటనేది స్పష్టంగా తెలుస్తుంది. సమాధానంలో మంత్రిగారే చెబుతున్నారు. ప్రభుత్వం దాదాపు ఎఐబిపి క్రింద 33 ప్రాజెక్టులను చేపట్టిందని మంత్రిగారు చెప్పారు. చేపట్టినటువంటి 33 ప్రాజెక్టుల్లోఇప్పటికే పది ప్రాజెక్టులు పూర్తయినాయని, ఇంకా మిగిలిన ప్రాజెక్టుల్లో పనులు కొనసాగుతున్నాయనే విధంగా కూడా మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇవి పూర్తిచేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుంది, ఎప్పటిలోగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది, ఇప్పటి వరకు నిర్మాణం పూర్తిచేయకపోవడానికి గల కారణాలేమిటనేది స్పష్టం చేయాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.20

మొత్తం ఆయకట్టు దాదాపు 14,91,000 ఎకరాలు అనుకుంటే 2009వ సంవత్సరం నాటికి 7,00,000 ఎకరాల దాకా ఇవ్వాలని అనుకున్నారు. కాని, పూర్తి చేసింది చూస్తే 4,80,000 ఎకరాలకు మాత్రమే ఇచ్చినట్టు మంత్రి గారి సమాధానంలో చెబుతున్నారు. కాబట్టి మేము బ్రహ్మాండంగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టుతున్నాము, వాటిని పూర్తి చేస్తున్నాం, ఆయకట్టుకు నీళ్లు ఇస్తున్నాం, లేకపోతే నిర్దిష్ట లక్ష్యాల మేరకు

మేము పని చేస్తున్నామని ఏదైతే చెబుతున్నారో వాటికి అనుగుణంగా ఈ యొక్క పనితీరు లేదనేది మంత్రి గారి సమాధానంలోనే స్పష్టం అవుతుంది. నేను ఇంకొకటి మంత్రి గారిని అడుగుతున్నాను, ఈ మధ్యన ఎఐబిపి ప్రాజెక్ట్స్ క్రింద కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు మిగతా ప్రాజెక్టుల కోసం దారి మళ్లాయనే ఆరోపణ ఒకటి ఉంది. దీనిలో ఎంత వరకు వాస్తవం ఉందనేది చెప్పాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ముఖ్యంగా బీమా లాంటి ప్రాజెక్టులను తీసుకుంటే వీటి కోసం వచ్చిన నిధులు ఎంత కేటాయించారు, ఎంత మేరకు నిధులు మిగతా ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం జరిగిందనేది స్పష్టం చేయాలని నేను కోరుతున్నాను. మంత్రి గారి సమాధానంలో 2009వ సంవత్సరం నాటికి 7,06,000 ఎకరాల దాకా నీటి పారుదల ఇవ్వాలని అనుకుంటే, కేవలం 4,80,000 ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇవ్వడం జరిగింది. ఇంకా చేపట్టిన ప్రాజెక్టులలో 22 ప్రాజెక్టుల పనులు ఇంకా జరుగుతున్నాయి. ఇంకా చాలాచోట్ల నీళ్లు ఇవ్వని పరిస్థితి ఉంది. ముఖ్యంగా మనం కొన్ని ప్రాజెక్టులను తీసుకుంటే దేవాదుల ప్రాజెక్ట్ లాంటివి చూసినా కూడా దీనిలో ఇంత వరకు ఒక ఎకరమునకు కూడా నీళ్లు ఇవ్వని పరిస్థితి ఉంది. కాబట్టి నేను మంత్రి గారిని కోరేది మీరు ఏ ఏ సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను టేకప్ చేశారు, ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేయవల్సిన అవసరం ఉంది, ఎందుకు అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయారో స్పష్టం చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇప్పుడు ఇచ్చిన వివరాలకంటే కూడా ఇంకా పూర్తి వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఇప్పుడు మేజర్ ఇరిగేషన్‌లో 12 ప్రాజెక్టులు, మీడియం ఇరిగేషన్‌లో 10 ప్రాజెక్టులు మొత్తం 22 ప్రాజెక్టులు ongoing projects. ఇప్పటికే 11 ప్రాజెక్టులు అంతకు ముందు ప్రారంభించినవి పూర్తి చేయడం జరిగింది. 2004-05వ సంవత్సరంలో కంటే ముందు ప్రతిపాదించిన 11 ప్రాజెక్టులలో 9 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. రెండు ప్రాజెక్టులు ongoing లో ఉన్నాయి. 2004వ సంవత్సరం తర్వాత ప్రతిపాదించిన 22 ప్రాజెక్టులలో ఎఐబిపి క్రింద 2 ప్రాజెక్టులు కంప్లీట్ అయ్యాయి. అది అలీ సాగర్ గుత్ప, SRSP-II ongoing project. ఈ సంవత్సరం 2009వ సంవత్సరంలో కంప్లీట్ చేయాలన్నది 2010-11వ సంవత్సరంలో కంప్లీట్ చేయడానికి లక్ష్యం నిర్దేశించుకున్నాం. ఎఫ్ ఎఫ్ సి శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ 2009వ సంవత్సరంలో కంప్లీట్ చేయాలన్న ఒరిజినల్ డెడ్‌లైన్ ఏదైతే ఉందో 2011-12వ సంవత్సరంలో కంప్లీట్ చేయాలని, అదేవిధంగా తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, అదేవిధంగా తోటపల్లి బ్యారేజి ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, దేవాదుల ప్రాజెక్ట్ 2011-12వ సంవత్సరంలో నాటికి, అదేవిధంగా తాడిపుడి ఎల్ ఐ ఎస్ ప్రాజెక్టుకు నీళ్లు పాక్షికంగా విడుదల చేయడం జరిగినా ఈ సంవత్సరం చివరి నాటికి తాడిపూడి ఎల్ ఐ ఎస్ ప్రాజెక్ట్, పుష్కర ప్రాజెక్ట్ కంప్లీట్ చేయాలనే ఉద్దేశం ఉంది. అదేవిధంగా రాజీవ్ బీమా ఎల్ ఐ ఎస్ ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరంలో కంప్లీట్ చేయడానికి లక్ష్యం నిర్దేశించుకున్నాం. మీడియం ప్రాజెక్టులలో పాలెంవాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి చేయాలని నిర్ణయించాము. స్వర్ణముఖి ప్రాజెక్ట్ ఇప్పటికే పూర్తి అయింది. ర్యాలివాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, జగన్నాధపూర్ లోని పెద్దవాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, మత్తడివాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, గొల్లవాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, వెలిగల్లు ప్రాజెక్ట్ ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయడం జరుగుతుంది. కొమరం భీం ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, నీల్వాయిలోని పెద్దవాగు ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం నాటికి, ముసురుమిల్లి ప్రాజెక్ట్ 2010-11వ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయడానికి తలపెట్టినాం. అదేవిధంగా కెఎల్‌రావు పులిచింతల ప్రాజెక్ట్ 2012వ సంవత్సరం మార్చి నాటికి, అదేవిధంగా కృష్ణా డెల్టా modernization కు 2012వ సంవత్సరం మార్చి నాటికి పూర్తి చేయాలనే విషయం,

అదేవిధంగా నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుంచి AIBP component క్రింద 2005-06వ సంవత్సరంలో రూ.137 కోట్లు, 2006-07వ సంవత్సరంలో రూ.910 కోట్లు, అదేవిధంగా 2007-08వ సంవత్సరంలో రూ.669 కోట్లు, 2008-09వ సంవత్సరంలో రూ.821 కోట్లు, 2009-10వ సంవత్సరంలో రూ.682 కోట్లు తీసుకోవడం జరిగింది.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఏ ప్రాజెక్ట్‌కు ఎంత?

MR. DEPUTY SPEAKER: You may send your list. Already ఆ విషయం ముందే చెప్పారు. He got a detailed statement. Other than the detailed statement, he will send you a copy.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆ సమాచారం అంతా ఉంది. I am not hesitatng to share with you.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, బీమా ప్రాజెక్టుకు ఎంత వచ్చింది, ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఎవరికి ఇష్టమైంది వారికి తప్పనిసరిగా చెబుతాను. రాజీవ్ బీమాలో cumulative expenditure రూ.1461 కోట్లు అయితే, ఇది ప్రాజెక్ట్ సైజ్‌గా కూడా ఉంది.

MR. DEPUTY SPEAKER: You can send that information to him.

SRI. PONNALA LAKSHMAIAH: No, No, Just give me one minute. Because he is very particular. Central assistance received in the case of Rajiv Gandhi Bhima Rs.1165.67 crores, balance central assistance to be released Rs.73.63 crores. దీనిలో ఒక విషయాన్ని అర్థం చేసుకోవల్సిన అవసరం ఉంది. ఇది ఎఐబిపి క్రింద ప్రతిపాదించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన మేరకు అందులో 90 శాతం సాధారణంగా అడ్వాన్స్ క్రింద ఇస్తుంది. ఆ అడ్వాన్స్ ఖర్చు పెట్టిన కొద్దీ Compliance Report, Utilization Certificate అయితే మిగతా బ్యాలెన్స్ కూడా ఇస్తారు. ఇది బడ్జెట్ కేటాయింపులతో ముడిపడి ఉన్న అంశం. ఇది deviate చేసే అవకాశం అనేది వాస్తవం కాదు. బడ్జెట్‌కు అడ్వాన్స్ వస్తుంది కాబట్టి ఖర్చు పెట్టుకొని దాని కోసం వినియోగిస్తారు. ఇందులో బిల్లులు పెండింగులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదనే విషయాన్ని దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః సార్, క్లారిఫికేషన్.

MR. DEPUTY SPEAKER: Question N o. 207 (2117) Minister for Major Irrigation., on behalf of the Chief Minister.

## రామగుండం నియోజక వర్గంలో ఎస్.సి.సి.ఎల్.చే నష్ట పరిహారం చెల్లింపు

ప్రశ్న నెం .207 (2117)

SRI S. SATYANARAYANA (Ramagundam) - Will the Chief Minister be pleased to state:

a) The extent of land acquired for Open cast mines by Singareni Collieries Company and the extent of land for which compensation totally settled;
b) Whether the cases for land compensation is finally settled for lands of Lingapur, Pamulapet of Ramagundam Constituency; and
c) If not, whether the Government will instruct the Singareni Colleries Company to settle these cases?

**ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR MAJOR IRRIGATION ( SRI PONNALA LAKSHMAIAH):**

a) Extent of land acquired for open cast mines by SCCL is Acres 11239.12 guntas and extent of land for which compensation settled is Acres 8333-231/4 guntas.
b) An extent of Acres 997.14 guntas land has been acquired from Pattadars in Lingapur, Pamulapeta of Ramgundam Constituency, an amount of Rs. 2,03,65,162 has been paid as per Land Acquisition awards in respect of the same. Enhancement of compensation cases re however pending in courts for settlement.
c) SCCL can only pay following due procedure of law and in cases where the cases are pending in court, appropriate court orders will have to be received.

శ్రీ సోమారం సత్యనారాయణః అధ్యక్షా, Coal requirement is inevitable for the progress. మీరు ఈ మధ్య చూస్తున్నారు. Open cast mines లో చాలా పెద్ద ఎత్తున ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్‌లో ప్రాబ్లం వస్తుంది. దానికి పర్యావరణం కొంత కారణం అయితే సింగరేణి కాలరీస్ అవలంబిస్తున్న పద్ధతులు కూడా కొంత కారణం. ఈ కేస్‌లో మీకు చాలా క్లియర్‌గా కనపడుతుంది. ఇందాక చెప్పిన ఓపెన్ క్యాస్ట్‌లో 1989వ సంవత్సరంలో gazette publication అయింది. ఆ తర్వాత 1991వ సంవత్సరంలో award pass చేసినారు, రూ.12,000 లు ఎకరానికి అక్కడ ఇచ్చారు. ఆ తర్వాత సెక్షన్ 18 ప్రకారం ఇది సరిపోదని రైతులు కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లిన తర్వాత లోయర్ కోర్టు, సివిల్ కోర్టు ఎకరానికి రూ.44 వేలు నిర్ణయించింది. అయితే ఈ రేట్ చాలా ఎక్కువగా ఉంది. భూములు నాసిరకమంటే కోర్టు ఒక కమిషన్‌ను వేసింది. కమిషనర్ కూడా ప్రాంతాన్ని చూసి ఇవి మంచి భూములే అని నిర్ణయించారు. ఆ తర్వాత సెషన్స్ కోర్టు కూడా రూ. 44 వేలు ఎకరానికి ఇవ్వడం న్యాయం అని తీర్పు చెప్పింది. ఆ తర్వాత సింగరేణి కాలరీస్ 2001వ సంవత్సరంలో హై కోర్టుకు వెళ్లారు. హై కోర్టు కూడా రూ. 55 వేలు ఎకరానికి ధర నిర్ణయించింది. దానిని ఇంకా పెంచింది. చూస్తుంటే ప్రతి కోర్టు కూడా వాళ్లు ఇచ్చింది న్యాయం కాదు అని పెంచుతూ వస్తుంది. అప్పుడు వాళ్లు సుప్రీం కోర్టుకు వెళ్లారు.

మ.12.30

ఎకరం రెండెకరాల భూములు ఉన్న రైతులు సుప్రీం కోర్టుకు పోయి సింగరేణి కాలరీస్ మేనేజ్ మెంటుతో పోరాటం చేయాలంటే జరిగే పని కాదు. సింగరేణి కాలరీస్ వారి పద్ధతులు మార్చుకోవలసిన అవ

సరం ఉంది. ప్రభుత్వం చెబుతోంది న్యాయంగా పోతుందని. న్యాయంగా పోవడం అంటే ఇదేనా అధ్యక్షా? సన్న, చిన్నకారు రైతుల విషయంలో రూ. 4 నుంచి నాలుగున్నర కోట్ల వరకూ అన్యాయం చెయ్యడం పద్ధతి కాదు. ఈ మధ్య సింగరేణి కాలరీస్‌లో దాదాపు 150 మంది వరకూ రైతులు చనిపోయారు. 1200 తాడి చెట్ల వరకూ వుండే ఆ 997 ఎకరాలూ పోతే అక్కడున్న గీత కార్మికులకు పని లేదు. రైతులకు, యువకులకు పనులు దొరకలేదు. వడ్రంగులకు కూడా ఈ వ్యవసాయం తగ్గడం వల్ల పనులు పోయాయి. ఈ ఓపెన్ కాస్టు ద్వారా ఎటువంటి లాభం అక్కడి రైతులకు కలగలేదు. దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్నా వారికి కాంపెన్సేషన్ సెటిల్‌మెంటు చేయకపోవడం దురదృష్టం. నేను ముఖ్యమంత్రి గారిని కోరేది – ఎంతమంది రైతులు ఈ 997 ఎకరాలలో వున్నారు ఈ 20 సంవత్సరాలలో కోల్ ప్రొడక్షను ఎంత వచ్చింది, దాని విలువ ఎంత, కాంపెన్సేషన్ విలువ ఎంత, ఇకనైనా హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రూ.55 వేలు చొప్పున ఎకరానికి ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వారికి ప్రభుత్వం ఏమైనా ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులతో నేను కూడా ఏకీభవిస్తాను. దురదృష్టవశాత్తు న్యాయస్థానాలలో ఈ కేసులు ఇంకా మగ్గివుంటున్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూసేకరణ విషయంలో మార్పులు తెచ్చిన విషయాన్ని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. గతంలో న్యాయస్థానాలకు వెళ్లి 10, 20, 30 సంవత్సరాలు ఉన్న వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూసేకరణ కన్సెంట్ అవార్డు మాదిరిగా తీసుకునే విధంగా 5 సంవత్సరాల నుంచి కార్యక్రమాలు చేస్తోంది. లింగాపూర్ గ్రామంలో దాదాపు 7 కేసులు న్యాయస్థానాలలో ఉంటే ఒక కేసు సెటిల్ అయిపోయింది. మరొక కేసు వారి సమ్మతి మేరకు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం దొరికితే కంపెనీ దీనిని వెంటనే సెటిల్ చేసింది. మిగతా 5 ఆ రకంగానే ఇంకా కోర్టులో ఉన్నాయి. The company is ready for settlement, if they come forward to settle it out of the Court ఆ విషయాన్ని ప్రత్యేకంగా వారి దృష్టికి తెస్తున్నాను. లింగాపూర్‌లో మరొక కేసు హైకోర్టులో పెండింగు వుంది. ఇవన్నీ కూడా పరిష్కారం కావాలంటే లబ్ధిదారులు ఎవరైతే కోర్టుకు పోయారో వారు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకుంటామని రాత పూర్వకంగా అనుమతి కనక ఇస్తే తప్పనిసరిగా సింగరేణి కాలరీస్ వారితో చర్చించి, ఇది చాలాకాలంగా పెండింగులో ఉన్న సమస్య కాబట్టి మానవతా దృక్పథంతో పరిష్కారం చేస్తామని తమ దృష్టికి తెస్తున్నాను.

DEPUTY SPEKER:- Q.No. 208 (1798) is postponed at the request of the Member.

## ప్రభుత్వేతర సంస్థలకు అంగన్‌వాడీ కేంద్రాల అప్పగింత

ప్రశ్న నెం.209(2085)

సర్వశ్రీమతి ఎ. అన్నపూర్ణ(ఆర్మూర్), ఎ. ఉమా మాధవ రెడ్డి(భువనగిరి), కె. లలిత కుమారి (శృంగవరపుకోట), టి. వనిత(గోపాలపురం), డి. అనసూయ(ములుగు), సత్యవతి రాథోడ్(డోర్నకల్) – గౌరవ ముఖ్య మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ప్రభుత్వం, అంగన్‌వాడి కేంద్రాలను ప్రభుత్వేతర సంస్థలకు అప్పజెప్పిన విషయం వాస్తవమేనా;

ఆ. ఈ విషయంలో ప్రభుత్వం ఎం.ఎస్.నెం.41, 42 జిఓలలో ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఇ. అయితే, అంగనవాడి కేంద్రాలను ప్రభుత్వేతర సంస్థలకు అప్పగించడంలో గల ప్రయోజనాలేమిటి;

ఈ. అయితే, ఆ వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి తరపున పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :**

అ. లేదండీ.
ఆ. లేదండీ.

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ కార్యకలాపాలను సమీక్షించి, పర్యవేక్షించడం కోసం అధికారాలను పంచాయతీరాజ్ సంస్థలకు సంక్రమింపు చేయడానికి భారత రాజ్యాంగంలోని 73వ సవరణను అనుసరించి 19-11-08 తేదీ గల ఎంఎస్.నెం.41 జిఓలో ఉత్తర్వులను జారి చేయడమయింది. సంబంధిత గ్రామ పంచాయతీలు తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవడం కోసం ఏకీకృత పిల్లల అభివృద్ధి సేవల సామాజిక ఆడిటు అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు, బరువు తక్కువ ఉన్న పిల్లలు, శిశువుల మరణాల రేటు, బాలింతల మరణాల రేటు వంటి వాటి సమీక్షను చేపట్టడానికి గ్రామ పంచాయతీలకు అధికారమివ్వడమయింది.

ఐసిడిఎస్ క్రింద అందించే సేవల నాణ్యతను మెరుగుపరచడానికి, అంగనవాడి వర్కర్లు / హెల్పర్ల హాజరీ క్రమబద్ధతను జాబితాలో చేర్చడానికి, అనధికార గైరు హాజరీపై చర్య తీసుకోవడానికి, వాస్తవిక ప్రగతి నివేదికలు సమర్పించడానికి, అంగనవాడి వర్కరు ద్వారా ప్రీ-స్కూలు ధృవ పత్రాలను జారీ చేయడం వంటి వాటి కోసం 7-1-2009 తేదీ గల ఎంఎస్ నెం.2 జిఓలో సవరించినట్లుగా 21-11-08 తేదీ గల ఎంఎస్ నెం.42 జిఓలో ఉత్తర్వులు జారీ చేయడమయింది. ఐసిడిఎస్ పథకాన్ని అమలు పరచడం కోసం ప్రభుత్వం ఏడాదికి సుమారు రూ.1496.00 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది. దిగువ పేర్కొన్న ముఖ్యమైన, ప్రశంసించదగిన లక్ష్యాలను నెరవేర్చేటట్లు చూడటం సంబంధితులందరి బాధ్యతాయుతమైన కర్తవ్యం అవుతుంది.

అ. 0-6 సంవత్సరాల పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం.
ఆ. పిల్లలు తక్కువ బరువుతో పుట్టడాన్ని నివారించడం.
ఇ. శిశు, బాలింత మరణాల రేటును తగ్గించడం.
ఈ. పౌష్టికాహార ఆరోగ్యం, పిల్లలకు ఆహారాన్ని ఇచ్చే పద్ధతులపై బాలింతలకు తెలియజెప్పడం.
ఉ. 6 సంవత్సరాల లోపు పిల్లలలోను, తల్లులలోను, రక్తహీనత, విటమిన్-ఎ లోపం, అయోడిన్ లోపాన్ని తగ్గించడం.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : అధ్యక్షా, ప్రభుత్వం, అంగనవాడి కేంద్రాలను ప్రభుత్వేతర సంస్థలకు అప్పజెప్పిన విషయం వాస్తవమేనా అంటే లేదండీ అన్నారు. అధ్యక్షా, మాకు తెలిసిన సమాచారం ప్రకారం పంచాయతీలలో విలేజ్ ఆర్గనైజర్సుకు జోక్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 41, 42 నెంబరు జీవోలను జారీ చేసింది. తేది 19 నవంబరు, 2008లో 41 నెం. జీవోను; తేది 21 నవంబరు, 2008న 42 నెం. జీవోను జారీ చేసింది. దానిలో

73-74 రాజ్యాంగ సవరణను అనుసరించి స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో వివిధ పథకాలను పంచాయతీలకు అప్ప గిస్తూ ఈ జీవోలను తెచ్చారు. ఈ జీవోలు తమ పాలిట శాపంగా మారేయని అంగన్‌వాడీ వారు ఆందోళన చేస్తే, ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు తాత్కాలికంగా వీటిని నిలిపివేయడం జరిగింది. అయితే ఆ జీవో లను మళ్లీ తక్షణమే అమలు చేయాలని 2009 డిసెంబరులో అన్ని జిల్లాలకు సర్క్యులర్ జారీ చేయడం జరి గింది. ఇది వాస్తవం. అయితే ఈ జీవో రావడం వల్ల స్థానిక సంస్థలు బలపడాలంటే ఆదాయ వనరులు కీలక మైన రంగాలలో నిధులను అప్పగిస్తే అది సాధ్యం అవుతుంది. కాని దానికి భిన్నంగా ఐసిడిఎస్ పథకాల వంటి వాటిని అప్పగించడం వల్ల ఉపయోగం ఉండదు. ఇది ఐసిడిఎస్‌ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను దూరం చేయడానికే అని భావించవలసి వస్తుంది. కాబట్టి ఇమీడియెట్‌గా ఆ జీవోను క్యాన్సిల్ చేయాలని, వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మరొకటి - రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. దానిలో 20 వేల వరకూ అంగన్ వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు ఉన్నాయి. మిగతా 60 వేల కేంద్రాలూ అద్దె భవనాల్లో ఉన్నాయి. అద్దెలు చెల్లించలేక పశువుల పాకల్లో అంగన్ వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మరి అద్దె బకాయిలు ఎప్పటిలోగా చెల్లి స్తారో చెప్పాలి. అదే విధంగా స్వంత భవనాలు ఎప్పటిలోగా నిర్మిస్తారు? అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.2200 మాత్రమే ఇస్తున్నారు. మరి సిబ్బందికి పని భారం ఎక్కువ, జీతం తక్కువ. జీతాలు కూడా నెల నెలా రాక ఇబ్బంది పడుతున్నారు. జీతాలు సక్రమంగా ఇచ్చి, వారి జీతాలను పెంచే ఆలోచన ఏదైనా ప్రభుత్వా నికి వుందా? 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న వారిని సూపర్‌వైజర్సుగా ఎందుకు నియమించడం లేదన్నది మరొకటి? కాంట్రాక్టు సూపర్‌వైజర్సు 314 మంది ఉన్నారు. వారిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం జీవో 11ను విడుదల చేసింది. దానిని అమలు చేయడం లేదు. అమలు చేసే దిశగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్సును రెగ్యులర్ చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

మ.12.40

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, జీ.ఓ. నెం.41, 42 ని ఏ తేదీల్లో ఇచ్చామో నేను చెప్పాను. కానీ మళ్లీ వారు అదే చెప్పడం జరిగింది. జీ.ఓ. జారీ చేసిన ఉద్దేశాలు కూడా నేను చెప్పాను. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలన్న అంశంపై ఆటోమెటిక్‌గా డెవల్యూషన్ ఆఫ్ పవర్స్ దీంట్లో మనం బదలాయించాము. దీని తాలుక పర్యవేక్షణ మాత్రమే మనం వారికి ఇవ్వడం జరిగింది. Day to day activities కానీ, వారిపై చర్యలు తీసుకొనే అధికారాలు కానీ దీంట్లో లేవు. అలాగే వారు తప్పుచేస్తే వారిని తొలగించే అధికారాలు మాత్రం ఇవ్వలేదు. అంగన్ వాడీ సెంటర్స్ ఏరకంగా పనిచేస్తున్నాయి, వారికి ఇచ్చిన పవర్స్, వారికి ఇచ్చిన సూచనలు, అంగన్‌వాడీ సెంటర్స్ ఏ విధంగా పనిచేయాలి వంటి అంశాలు, అలాగే వారు సక్రమంగా సెంటర్స్‌ని నిర్వహిస్తున్నారా లేదా, ఒకవేళ విధులు సక్రమంగా నిర్వర్తించకపోతేచూసి పై అధికారులకు కంప్లైంట్ చేసి సక్రమంగా వారు నిర్వర్తించే పద్ధతిని చేస్తున్నాము. భారత రాజ్యాంగంలో ఎవరైనా ఉద్యోగాలు నిర్వర్తిస్తున్నప్పుడు వాటిని పర్యవేక్షించి, వాటిని పై అధికారులకు చెప్పే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంటుందని తెలియజేస్తున్నాను. అవే ఈ జి.ఓ.లో ఇవ్వడం జరిగింది. మీరనుకొన్నట్లు, ఏ విధంగా వారిపై పర్యవేక్షణ అంటే, వారేదైనా తప్పు చేస్తే వెంటనే శిక్షించి, వారిని తొలగించడం అటువంటి అధికారాలు

ఇవ్వకుండా, సక్రమమైన రీతిలో, ఏ ఉద్ధేశ్యంతోనైతే ఈ అంగన్‌వాడీ సెంటర్స్‌ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందో, ఆ ఉద్ధేశ్యాన్ని నిలపడం కోసం వీటిని ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అద్దెలు ఇవ్వలేదని సభ్యులు చెప్పారు. చాలా సెంటర్స్ అద్దె భవనాల్లో ఉన్నాయనిచెప్పారు.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, ఈ నెల మొదటి వారంలో రూ.106 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇవి అద్దె, జీత భత్యాలు, ట్రావెలింగ్ అలవెన్సుల వంటి వాటి కోసం విడుదల చేయడం జరిగింది. అంగన్ వాడీ సెంటర్స్‌కి సంబంధించి కొత్త భవనాల గురించి అడుగుతున్నారు. రాష్ట్రంలో 73300 అంగన్‌వాడీ సెంటర్స్ ఉంటే, పక్కా భవనాల్లో 17769 ఉన్నాయి. మామూలువి అంటే టెంపరరీ షెడ్స్ వంటివి 400 లు ఉన్నాయి, గవర్నమెంట్ కమ్యూనిటీ హాల్స్ గానీ, ప్రైవేటు బిల్డింగ్స్ వంటివి అన్నీ కలుపుకొని 3011 భవనాలు ఉన్నాయి. టెంపరరీగా 5329 అంగన్‌వాడి సెంటర్స్ ఉన్నాయి. 44746 అద్దె భవనాలు ఉన్నాయి. వీటన్నిటిని ఆలోచన చేసి నాబార్డ్ లో వచ్చే ప్రాజెక్టులో మనం తయారు చేయడం జరుగుతుంది. ఇవన్నీ కూడా పక్కా భవనాల్లో ఉండాలన్నదే ప్రభుత్వం యొక్క ఆలోచన. వీటిని పరిశీలించి పక్కా భవనాలు ఏర్పాటు చేసే అంశాన్ని చేస్తున్నామన్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు జీత భత్యాల గురించి మాట్లాడడం జరిగింది. 2005-06వ సంవత్సరంలో అంగన్ వాడీ వర్స్‌కీ జీతం రూ.200 ఉండగా, ఆనాడు ముఖ్యమంత్రి గా ఉన్న డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు దాన్ని రూ.1200లకు పెంచడం జరిగింది. ఆ తదుపరి సంవత్సరం మళ్లీ అంగన్ వాడీ వర్కర్స్ నుండి రిక్వెస్ట్ వస్తే, దాన్ని పరిశీలించి మరో రెండు వందలు పెంచి రూ.1400లు ఇవ్వడం జరిగింది. 2008-09 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అంగన్ వాడీ వర్కర్స్‌కి రూ.500లు పెంచగా, దానికి మరో మూడు వందల రూపాయలు జత చేసి రూ.800లు గా చేసి మొత్తం రూ.2200లు అంగన్ వాడీ వర్కర్స్‌కి ఇస్తున్నాము. ప్రభుత్వం ఏ ఉద్ధేశ్యంతో అయితే నిర్దేశించి ఈ కారక్రమాన్ని చేస్తున్నామో అది విజయవంతంగా జరిగేట్లు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

MR DEPUTY SPEAKER : Q.NO.1376.

(అంతరాయం)

we have to regulate the time. Please sit down. It is already single supplementary.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : అధ్యక్షా, సెలక్షన్ కమిటి ఛైర్మన్‌గా ఎమ్.ఎల్.ఏ.నా కాదా? ఆర్.డి.ఓ. ఛైర్మన్‌గా ఉండి, ఎమ్.ఎల్.ఏ.ని మామూలు ఒక మెంబర్ లాగా వేశారు, ఎమ్.ఎల్.ఏ. ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటారా , ఉండరా? ఎమ్.ఎల్.ఏ.కి ఖచ్చితంగా ఛైర్మన్ పదవి ఇవ్వాలి. రూ.106 కోట్ల బడ్జెట్‌లో పెట్టి రిలీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సొమ్ములో సొంత భవనాలకు ఎంత ఇస్తున్నారు? బకాయిలకు కూడా ఇవ్వాల్సి ఉంది. వారి జీత భత్యాలకు ఎంత కేటాయించారు. ఈ విషయాలు మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, ఎవరైతే అంగన్ వాడి వర్కర్స్‌ని మనం సెలక్ట్ చేస్తామో, ఆ సెలక్షన్ కమిటీకి ఎమ్.ఎల్.ఏ. ఛైర్మన్ ఉంటారా లేక మెంబర్‌గా ఉంటారా క్లారిఫై చేయాలని వారు అడుగుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ. ప్రకారం డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. ఎమ్.ఎల్.ఏ. మెంబర్‌గా ఉంటారు. కలెక్టర్ తనకు ఉన్న పని వత్తిడి వల్ల ఆర్.డి.ఓ.కి పవర్స్ డెలిగేట్ చేసి ఉంటే ఉండవచ్చు తప్ప... కమిటీకి మాత్రం కలక్టర్ గారే ఛైర్మన్‌గా ఉంటారు. ఎమ్..ఎల్.ఏ. మెంబర్‌గా ఉంటారు. ఎమ్.ఎల్.ఏ.ని ఛైర్మన్‌గా చేయాలని అడిగితే, దాన్ని పరిశీలించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

(అంతరాయం)

ఏవైతే వెకెన్సీలు ఉన్నాయో, వాటి నిమిత్తం ప్రభుత్వం సూచనలు ఇచ్చింది. జిల్లాల్లో ఉన్న వెకెన్సీలను కలెక్టర్ అధ్యక్షతన వారు చేసుకొని, వాటన్నిటిని చేసుకోమని ఇచ్చాము. వేకెన్సీలు ఎక్కువగా ఉన్నట్లు గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశమైన తరువాత, లేక రేపు, ఎల్లుండిలోపు ఈ విషయంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, వేకెన్సీలు ఎందుకు ఉన్నాయి, ఎందుకు భర్తీ చేయలేకపోయారు, అన్న విషయాలను రెవ్యూ చేసి, ఆ విషయాలను గౌరవ సభ్యుల దృష్టికి లిఖిత పూర్వకంగా పంపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ నెల మొదటి వారంలో రూ.106 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఆల్‌రెడి వారు చెప్పేవన్నీ అడ్జెస్ట్ అయ్యాయి. ఈ సొమ్మును అద్దెల కోసం, జీత భత్యాల కోసం, టి.ఎ.బిల్స్ కోసం విడుదల చేశాము. ఈ డబ్బుతో ఫిబ్రవరి నెల వరకు ఉన్న బకాయిలు చెల్లించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మ. 12.50

## శ్రీకృష్ణ దేవరాయ జయంతి

ప్రశ్న నెం 210 (1376)

సర్వశ్రీ డి.ఎల్.రవీంద్ర రెడ్డి(మైదుకూరు), ఇ. ప్రతాప్ రెడ్డి(శ్రీశైలం), ఎ. అమరనాథ రెడ్డి(రాజంపేట), బి.కె. పార్థ సారథి(పెనుకొండ), పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి – గౌరవనీయులైన సమాచార,పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీ కృష్ణ దేవరాయల 500 జన్మదిన వార్షికోత్సవాన్ని జరిపే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**సమాచార,పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ( శ్రీమతి జె.గీత):**

అ) ఇది శ్రీ కృష్ణ దేవరాయలజన్మదిన వార్షికోత్సవం కాదు. ఇది వారి 500 వ పట్టాభిషేక వార్షికోత్సవము.

దీనిని ప్రభుత్వం తగిన రీతిలో జరపాలని యోచిస్తున్నది.

ఆ) ఇందు నిమిత్తం ప్రభుత్వం, ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సరైన పద్ధతిలో

ఈ ఉత్సవాన్ని నిర్వహించడం కోసం సంబంధిత చరిత్ర కారుల సలహాలతో విజయనగర సామ్రాజ్యానికి

సంబంధించిన చారిత్రాత్మక ప్రదేశాలను గుర్తించుచున్నది. ఈ కమిటీ 19.3.2010 వ తేదీన సమావేశం కానున్నది.

DR. D.L. RAVINDRA REDDY: Thank you very much Hon'ble Deputy Speaker, Sir. I am thankful to the Hon'ble Minister because she corrected me by saying that it is not Birth Anniversary of Sri Krishna Devaraya but the 500th Year of his Coronation. సార్, ఇప్పుడు విజయనగర సామ్రాజ్యానికి ఒక ప్రత్యేకత వుంది సార్. ఈ సామ్రాజ్యం రాయలసీమ ప్రాంతంలో వుంది. ప్రత్యేకంగా మంత్రి గారిని ప్రశ్నించేదేమంటే నెల్లూరు జిల్లాలో ఉదయ గిరి అనేటువంటి ప్రాంతం వుంది. ఈ ఉదయగిరి విజయ నగర సామ్రాజ్యానికి రెండవ రాజధాని అని ఏమైనా చారిత్రిక ఆధారాలున్నాయా? మీరు జరుపబోయే ఉత్సవాలను అక్కడ ఉదయగిరిలో జరిపేటువంటి ప్రతిపాదన ఏదైనా వుందా? విజయనగర సామ్రాజ్యం గురించి చరిత్రకారులు చాలా చెప్పారు. విజయనగర సామ్రాజ్యంలో రాయలు ఏలిన రాయలసీమ రత్నాల సీమ అని అందరూ అంటుంటారు. అటువంటి ఆ సామ్రాజ్యంలో వాళ్లు నిర్మించిన చెరువులు, కుంటలు,దేవాలయాలు వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, వారి పరిపాలనా కాలంలో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రభుత్వం ఏమైనా ప్రకటన చేసిందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను సార్.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, శ్రీ కృష్ణ దేవరాయలు 1501-1529 సంవత్సరం మధ్యకాలంలో విజయ నగర సామ్రాజ్యాన్ని ఎంతో వైభవంగా పరిపాలించారు. శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో సాహిత్యం,ఇతర కళలకు, చారిత్రాత్మక కట్టడాలకు నిలయమైన పెనుగొండను శ్రీ కృష్ణ దేవరాయలు తమ రెండవ రాజధానిగా చేసుకున్నారు. దీనిలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ' తిమ్మరుసు బంధిఖానా , సమాధితోబాటు, గగన్ మహల్, కోటమీద నరసింహ స్వామి దేవాలయం, ఖిల్లాలు , అశ్వ శాలలు, గజ శాలలు, గరిడీ మందిరాలు , అనేక రకమైన దేవాలయాలు, దర్గాలూ వున్నాయి. అంతేగాకుండా ఈ కోట అర్థ చంద్రాకారంలో వుండి, ఏడు ప్రాకారాలు, 35 మైళ్ల విస్తీర్ణంలో వున్న అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కట్టడము. కాబట్టి విజయ నగర సామ్రాజ్యం ఆంధ్ర వైభవాన్ని, సంస్కృతిని సంప్రదాయాలను ఏంతో చాటి చెప్పడం జరిగింది. ' దేశ భాషలందు తెలుగు లెస్స '
అని చాటి చెప్పిన మహా నాయకుడు శ్రీ కృష్ణ దేవరాయలు.

అనంతపురం జిల్లాలోని పెనుగొండ విజయ నగర సామ్రాజ్యానికి రెండవ రాజధాని, అక్కడ అనేకమైన చెరువులు, కుంటలు, కట్టడాలూ వున్నాయి. కాబట్టి, ఇక్కడే పట్టాభిషేక మహోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తే సముచితంగా వుంటుంది. ఎందుకంటే, హంపీ తర్వాత ఎక్కువ ప్రాశస్త్యం వున్నది పెనుగొండకే. కాబట్టి ఆ చారిత్రాత్మకమైన, విలువైన ప్రాశస్త్యం పెనుగొండకే వచ్చేందుకు బళ్లారిలో వారు నిర్వహించిన పట్టాభిషేక ఉత్సవాలకు ఏ మాత్రమూ వైభవం తగ్గకుండా ఈ పట్టాభిషేక మహోత్సవాలను పెనుగొండలో నిర్వహించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీఢ: అధ్యక్షా, డి.ఎల్. రవీంద్రా రెడ్డి గారు, అలాగే పల్లె రఘునాథ రెడ్డి గారు ఇద్దరూ కూడా రాయలసీమకు చెందినటువంటి వారు. ముఖ్యంగా పల్లె రఘునాథ రెడ్డి గారు అనంతపురం జిల్లా వారు. మరి అనంతపురం జిల్లాలోనే ఈ కార్యక్రమాన్ని పెట్టాలని కూడా మనం నిర్ణయించడం జరిగింది.

ఈ విషయంగా ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మేము ఒక మీటింగు జరపడం జరిగింది. ఆ మీటింగులో నిర్ణయం తీసుకునేప్పుడు ఆ రోజు అక్కడ కలెక్టరుతోబాటు సంబంధిత అధికారులు అందరూ వున్నారు. ఆ తర్వాత మరొక రోజు నేను అనంతపురం జిల్లాకు వెళ్లి అక్కడున్నటువంటి ప్రజా ప్రతినిధులు , ఎమ్మె ల్యేలు, మంత్రి వర్యులు రఘువీరా రెడ్డి, కలెక్టరుతో సహా చాలా సుదీర్ఘంగా మీటింగు జరపడం జరిగింది. ఆ రోజు ఆ మీటింగులో పల్లె రఘునాథ రెడ్డి గారు కూడా వున్నారు.

అయితే ఆరోజు పెనుగొండ అని అనుకోలేదు. అనంతపురం జిల్లాలోనే బేస్ చేసుకుందామని ముఖ్యమంత్రి గారు కూడా మాకు ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. అయితే ముఖ్యమంత్రి గారు ఒక కమిటీని ఫార్మ్ చేయవలసిందిగా మాకు చెప్పారు. మేము ఒక కమిటీని ఫార్మ్ చేయడం జరిగింది. ఆ కమిటీకి నేను సాంస్కృతిక శాఖ మంత్రిగా ఛైర్మన్ గాను, మెంబర్స్‌గా మన ఆనం రామనారాయణ రెడ్డి గారు, రఘువీరా రెడ్డి గారు వున్నాము. ఎందుకంటే ఆనం రామ నారాయణ రెడ్డి గారు అక్కడి ఇన్‌చార్జ్ మినిస్టరు. అలాగే కన్వీనర్ ప్రిన్సిపల్ సెక్రటరీ చెల్లప్ప గారు. దీనిలో ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్, కల్చర్ డిపార్ట్‌మెంట్, టూరిజం డిపార్ట్‌మెంట్ యిన్ని శాఖలు కలసి వున్నాయండీ.

రఘునాథ రెడ్డి గారు చెప్పినట్లుగా ఆనాటి విజయనగర సామ్రాజ్యం, మన ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా, తమిళనాడు, కర్ణాటక, కేరళకు కూడా చేరినటువంటి పెద్ద సామ్రాజ్యం. వారు మంచి పేరు తెచ్చుకున్న వారు. వారు ఎగ్జాక్ట్‌గా ఈ వికృతి నామ సంవత్సరంలోనే 500 సంవత్సరాల క్రితం పుట్టారు. అలాంటి మహనీయుడు, మహరాజు గురించి మనం పెద్ద ఎత్తున ఉత్సవాలు ముందే చేయాలని అనుకున్నాము. కాని అది కొన్ని కారణాల వల్ల చేయలేక పోయాము. అది మీకు తెలిసిన విషయమే. మనకు ఒక సంవత్సరం వరకూ సమయం వుంది. కాబట్టి, ఈ నెల 19 వ తారీకునే మేం మీటింగు పెట్టుకున్నాము. ఆ మీటింగులో ఎక్కడెక్కడ ఏమి చేయాలని నిర్ణయించుకుంటాము. రఘునాథ రెడ్డి గారికి ఆల్ రెడీ తెలుసు. మొన్న నేను అనంతపురం జిల్లాకు పోయినపుడు మేం ఒక్క మీటింగుతోనే సరిపెట్టుకోలేదు. ఆ రోజు మేం కళ్యాణ దుర్గానికి వెళ్లి, దేవరాయలు కట్టించినటువంటి ప్రాచీన ఆలయాలను పునరుద్ధరించే నిమిత్తం దాదాపు రూ. 80 లక్షలు ఆర్కియాలజీ డిపార్ట్‌మెంటుకు రెస్టొరేషన్ అండ్ రెన్నోవేషన్ అన్నది కూడా మేం మొదలు పెట్టడం జరిగింది. దానికి శంఖు స్థాపన నేనూ మంత్రిగారు కలిసి చేయడం జరిగింది.

రోశయ్య గారి ఆధ్వర్యంలో ఈ యొక్క ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వుంది. శ్రీ కృష్ణ దేవరాయలవంటి మహా రాజు మన రాష్ట్రంలో పుట్టడం, మనకు యింత పేరు తెచ్చిపెట్టడం అన్నది ఎవరం మరచిపోలేదు. మరచిపోలేము కూడా. రానున్న తరాల వారు కూడా ఆయనను గుర్తు పెట్టుకునేలా చేస్తాము. ప్రతి ఊరిలో ఒక చెరువు, ప్రతి ఊరిలోఒక ఆలయం వుండాలని ఆ నాటి మహనీయుడైన ఆయన, ఆశించి మంచి అడ్మినిస్ట్రేషన్ చేసిన వ్యక్తి ఆయన.

రవీంద్రా రెడ్డి గారేమో ఉదయగిరిని సెకండ్ క్యాపిటల్ అంటారా అని అడిగారు. చాలా వరకూ నేను విన్నది , రఘునాథ రెడ్డి గారు చెబుతున్నదీ కూడా పెనుగొండనే సెకండ్ క్యాపిటల్ అంటారని. ఆఫ్టర్ హంపీ. కాబట్టి, కర్ణాటకా వారు చేసింది చేశారు. మనం కూడా వారికి తీసిపోకుండా పెద్ద ఎత్తున్న ఉత్సవాలను చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.కె. పార్థ సారధి : అధ్యక్షా, ఆంధ్ర భోజుడు, ఆంధ్ర మహా విష్ణువు........

MR. DEPUTY SPEAKER: Please ask supplementary. This is not the time for questions. Please ask supplementary.

శ్రీ బి.కె. పార్థ సారధి : అధ్యక్షా, ఆంధ్ర భోజుడు, ఆంధ్ర మహా విష్ణువు, ఆంధ్ర వల్లభుడు అయిన శ్రీ కృష్ణ దేవరాయలు వారి 500 కొరేనేషన్ డే సందర్భంగా '' అనులనేల యన్న దేశంబు తెలుగేను. తెలుగు వల్లభుండు .......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : డైరెక్టుగా ప్రశ్న అడగండి.

శ్రీ బి.కె. పార్థ సారధి: ఎర్ర ఋతువు జేరి ఎరుగవే భాష అని ,దేశ భాష లందు తెలుగు లెస్స అని చెప్పి, నొక్కి వక్కాణించినటువంటి శ్రీకృష్ణ దేవరాయల గురించి మనం చెప్పుకోవలసివుంది. అదే కాదు ఆయన రాసినటువంటి కావ్యం, ' ఆముక్త మాల్యద' ఆయన గురించి .......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : లేదండీ. ప్లీజ్ క్వశ్చన్ అడగండి.

శ్రీ బి.కె. పార్థ సారధి: సార్, ఈ సందర్భంగా కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి శ్రీకాకుళంలో ఆంధ్ర మహా విష్ణువు దేవాలయం వుంది. కొండపల్లిలో ఖిల్లా వుంది. వాటిని అభివృద్ధి చేయడానికి మన కల్చర్ డిపార్ట్‌మెంట్ అక్కడ ఏమైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నారా అని అడుగుతున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, పెనుగొండ, ఉదయగిరి అన్నది సెకండ్ క్యాపిటల్ ఏది అన్నది historians should tell us. దాని గురించి ఈ మధ్య వార్తా పత్రికలలో చూశాను. పెనుగొండ పట్టణానికి సంబంధించి వార్తా పత్రికలో నేను చూశాను. విజయనగర సామ్రాజ్యాధీశులు కట్టిన కట్టడాలన్నిటినీ పురావస్తు శాఖ వారి పర్మిషన్ లేకుండానే ఎవరో అక్కడ వున్నటువంటి ఒక బాబా అంతా నాశనం చేస్తున్నారని వార్త పత్రికలో నేను చూశాను. దయచేసి దానికి సంబంధించి , ఆ బాబా మీద ఏమైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.శశిధర్ రెడ్డి (సనత్‌నగర్): అధ్యక్షా,

(Interruptions)

MR. DEPUTY SPEAKER: He is also a Member. Do not say like that.

శ్రీ ఎం.శశిధర్ రెడ్డి : అధ్యక్షా, కృష్ణా జిల్లాలో వున్నటువంటి శ్రీకాకుళంలోని ఆంధ్ర మహా విష్ణువు దేవాలయంలో శ్రీ కృష్ణ దేవరాయలు 3 నెలలు వున్నారనేటువంటి మాట చెప్పబడుతున్నది. అక్కడ ఒక మండపాన్ని కూడా వారు నిర్మించడం జరిగింది. ఇటీవల దానిని డిమాలిష్ చేసి కొత్తగా ఒక బిల్డింగ్‌ని కన్‌స్ట్రక్ట్ చేశారనే మాట తమకు తెలియజేస్తున్నాను. ఈ 500 సంవత్సరాల పట్టాభిషేకోత్సవ యానివర్శరీని జరుపుకుంటున్న సందర్భంలో , ఈ విధంగా కృష్ణ దేవరాయలుచే నిర్మింపబడిన అన్నింటినీ ప్రాపర్‌గా ఎనలైజ్ చేసి వాటన్నింటినీ ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తున్నదా అని తెలియజేయవలసిందిగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

మ.1.00

డా. జె. గీత: డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు, శశిధర్‌రెడ్డిగారు మాట్లాడటం జరిగింది. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ పెనుగొండలో ఉన్నటువంటి మాన్యుమెంట్స్‌ను ఒక బాబా ఆక్రమించారు, వారిపై ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నారని అడగటం జరిగింది. నేను అనంతపురం జిల్లాలో మీటింగ్ పెట్టినప్పుడు కూడా ఆరోజు అందరి సమక్షంలో ఈ విషయంపై చర్చ జరిగింది. ఒక్క అనంతపురం జిల్లానే కాదు, ఎక్కడైనా సరే ఎవరైనా ఇటువంటి ఆర్కియలాజికల్ మాన్యుమెంట్స్‌ని ఎన్‌క్రోచ్‌చేస్తే వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ మావద్ద ఉన్నాయి. అదేవిధంగా హైదరాబాద్‌లో బహదుర్‌షాహి మషూర్‌ఖానాలో ఎన్‌క్రోచ్‌మెంట్స్ విషయంలోకూడా మేము కోర్టును ఆశ్రయించి కోర్టుద్వారా మేము తీసుకోగలిగాము. ఎక్కడైనా ఇటువంటివి జరిగితే తగు చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాము. అదేవిధంగా మ|్రి శశిధర్‌రెడ్డిగారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఒక మాన్యుమెంట్‌ను డిమాలిష్‌చేసి కట్టారని చెప్పారు.

MR. DEPUTY SPEAKER: It is not Srikakulam District. It is Krishna District, Srikakulam Village.

డా. జె. గీత: కృష్ణా జిల్లాగురించి చెప్పారు. వారి కట్టడాలే కాదు, వారు జయించిన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. తిరుపతి, చంద్రగిరి, కొండపల్లి, సింహాచలం, కాళహస్తి, ఉదయగిరి, శ్రీకాకుళం, కొండవీడు మొదలైన ప్రాంతాలు వారు జయించిన ప్రాంతాలు. నేను చెప్పేదేమంటే 19వ తేదీ మీటింగ్ పెట్టాము. అందులో మెంబర్స్‌నే కాకుండా స్పెషల్ ఇన్వైటీస్‌గా హిస్టోరియన్స్‌ను, చరిత్రకారులను కూడా పిలుస్తున్నాము. వారందరి సలహాలు, సూచనలతో ఏమి చేయాలి, ఎలా చేయాలి, ఎలా ప్రొటెక్ట్ చేయాలనే నిర్ణయాలను తీసుకుంటాము. సభ్యులు కూడా సూచనలు ఉంటే దయచేసి నాకు అందచేస్తే అవి కూడా తప్పకుండా మేము ఫాలో అవుతాము.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి(సూర్యాపేట): రిజల్యూషన్ ఎప్పుడు మూవ్ చేస్తారు?

MR. DEPUTY SPEAKER: It will be taken up, please sit down. Now Short Notice Question No.1531-K, Minister for Roads & Buildings.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి: రిజల్యూషన్ ఎప్పుడు మూవ్ చేస్తారు?

MR. DEPUTY SPEAKER: It will be taken up immediately, please sit down.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కదిరి, పుట్టపర్తిల మధ్య రెండు లైన్ల రోడ్డు వేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.210-ఎ (1531-కె).

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, బి.కె. పార్థసారధి, పి. అబ్దుల్‌ఘని(హిందూపూర్ - గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనంతపురం జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గంలోని విమానాశ్రయం సమీపంలో ఆసుపత్రినుండి పుట్టపర్తివరకు నాలుగు లైన్ల ఆర్ అండ్ బి రోడ్డును వేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా;

ఆ) కదిరిగుండా చెన్నైనుండి పుట్టపర్తికి వచ్చే భక్తులకు సౌకర్యాన్ని కలుగచేసే ఉద్దేశ్యంతో కదిరి-నల్లమడ-పుట్టపర్తి రోడ్డును రెండు లైన్ల రోడ్డుగా మార్చడానికి కూడా ప్రభుత్వం యోచిస్తున్నదా;

ఇ) అయితే, ఈ పనులను ఎప్పటిల్పోగా చేపట్టడమవుతుంది?

**రోడ్లు, భవనాలశాఖామంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, పుట్టపర్తి పట్టణం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, శ్రీ భగవాన్ సత్యసాయిబాబా నివాసం ఉండే కేంద్రం. ఈ పుట్టపర్తికి ప్రతి దినం దేశ విదేశాలనుండి వేలాదిమంది భక్తులు స్వామివారి సందర్శనార్థం వస్తూ పోతూ ఉంటారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. పుట్టపర్తిలో 1/0 మరియు 2/0 వరకు ఫోర్ లేన్ రోడ్డు ఉన్నది. తరువాత 5/0 to 6/4 వరకు ఫోర్ లేన్ రోడ్డు ఉంది. ఈమధ్యలో 2/0 నుండి 5/0 వరకు ఫోర్ లేన్ రోడ్డు లేకపోవటంవలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మంత్రిగారు దయచేసి ఆ రోడ్డును

మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాను. గతంలో మంజూరుచేశారు. ఎయిర్‌పోర్ట్‌వారు అభ్యంతర పెట్టటంవలన కొంత అంతరాయం వచ్చింది. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌వారు అభ్యంతర పెట్టటంలేదు, స్మాల్ డీవియేషన్స్ ఒప్పుకుంటున్నారు. కాబట్టి దయచేసి ఆ రోడ్డుకు నిధులు మంజూరుచేయవలసినదిగా కోరుతున్నాను. రెండవ రోడ్డు చెన్నైనుండి కదిరి మీదుగా నల్లమడ-పుట్టపర్తికి వస్తున్నారు. దీనివలన భక్తులకు 30 కిలోమీటర్లు దగ్గర అవుతుంది. వేరే రోడ్డుద్వారా వస్తే సుమారు 50 కిలోమీటర్లు దూరం పెరిగే అవకాశం ఉంది. ఇది కూడా సింగిల్ రోడ్డు ఉంది. దీనిని డబుల్ రోడ్డుగా చేస్తే భక్తులు వచ్చేదానికి, పోయేదానికి అంతరాయం ఉండదు. కాబట్టి ఆ రోడ్డును కూడా శాంక్షన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

మూడవ విషయం ఏమంటే ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు పుట్టపర్తి అభివృద్ధి సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. సంబంధిత మంత్రులతో మమ్మల్ని కూడా పిలిచి సమావేశం ఏర్పాటుచేసి పుట్టపర్తి అభివృద్ధికోసం రూ.10 కోట్లు శాంక్షన్ చేసినందుకు ముఖ్యమంత్రి రోశయ్యగారికి, మంత్రులు గీతారెడ్డిగారికి, గల్లా అరుణ కుమారిగారికి, బొత్స సత్యన్నారాయణగారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ రెండు రోడ్లు కూడా శాంక్షన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సగం సమాధానం వారే చెప్పారు. పుట్టపర్తికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు సంబంధిత మంత్రులతో మీటింగ్ పెట్టటం జరిగింది. అందులో కోడూరు-ధర్మవరం రోడ్డు widening and strengthening కోసం రూ.2 కోట్లు కేటాయించటం జరిగింది. అదేవిధంగా మామిళ్లకుంట-పుట్టపర్తి రోడ్డుకు రూ.1.50 కోట్లు కేటాయించటం జరిగింది. మొత్తం రూ.3.50 కోట్లు కేటాయించటం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు మామిళ్లకుంట-పుట్టపర్తి రోడ్డు 8.35 కిలోమీటర్లు ఉన్నది. ఈ రోడ్డులో 0 కిలోమీటర్‌నుండి 2 కిలోమీటర్‌వరకు మరియు 5 కిలోమీటర్‌నుండి 6/6 వరకు 3.60 కిలోమీటర్లను హడ్కో నిధులతో రెండు లేన్లనుండి నాలుగు లేన్ల రోడ్డుగా అభివృద్ధి చేయటం జరిగింది. 2 కిలోమీటర్‌నుండి 5 కిలోమీటర్‌వరకు రెండు లేన్ల రోడ్డు ఉన్నది. ఈ రోడ్డు పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరగా ఉండటంవలన నాలుగు లేన్ల రోడ్డుగా చేయటానికి ఎయిర్‌పోర్ట్ అధికారులు ఒప్పుకోలేదు. రీఎలైన్‌మెంట్ చేయవలసినదిగా వారు కోరటం జరిగింది. 2 కిలోమీటర్‌నుండి 5 కిలోమీటర్‌వరకు రీఎలైన్‌మెంట్ ప్రతిపాదనలు ప్లాన్‌లో రూ.10 కోట్లతో పరిపాలనాపరమైన అనుమతి మంజూరును కోరుతూ ప్రభుత్వానికి సమర్పించాము. కదిరి-నల్లమడ-పుట్టపర్తి రోడ్డును రెండు లేన్ల రోడ్డుగా విస్తరించే ప్రతిపాదన లేదు. కదిరినుండి పుట్టపర్తిని కలుపుతూ కదిరినుండి హిందూపూర్‌రోడ్డు 11 కిలోమీటర్లు డబుల్ లేన్ బి.టి.తో స్టేట్ హైవే నెట్‌వర్క్ రోడ్డు. పులగంపల్లినుండి నల్లమడవరకు 11.20 కిలోమీటర్లు సింగిల్ లేన్ బి.టి.తో జిల్లాపరిషత్ రోడ్డు ఉంది. మొలకవేములనుండి ఓ.డి.సి. రోడ్డు 16/8 నుండి 18/4 వరకు సింగిల్ లేన్ బి.టి.తో

మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డు ఉంది. బుక్కపట్నంనుండి నల్లమడ రోడ్డు 24.625 కిలోమీటర్లు సింగిల్ లేన్ బి.టి.తో జిల్లాపరిషత్ రోడ్డు ఉంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీవారు ఒప్పుకోని మూలంగా ఆ మధ్యలో రెండు లేన్లుగా ఉంది. దానిని రింగురోడ్డుగా వేయమని వారు అడుగుతున్నారు. వారి సూచనను పరిశీలించటం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER: Question No. 210 – B (1530) is postponed.

## ప్రకటన

## 19.3.2010న చర్చకు తీసుకోబడే బిల్లుల గురించి

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that the following bills will be taken up for discussion during the evening session, to be held on Friday, the 19th of March 2010.

Amendments with regard to the said bills will be received up to 4.00 PM of 18-03-2010.

Bills to be taken up are:

1) The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010. (LA Bill No.2 of 2010)

2) The Andhra Pradesh Excise (Amendment) Bill, 2010 (LA Bill No.4 of 2010)

3) The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010 (LA Bill No.7 of 2010)

4) The Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010 (LA Bill No. 1 of 2010).

5) The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 (LA Bill No.22 of 2009).

6) The Andhra Pradesh Public Procurement Bill, 2010 (LA Bill No.5 of 2010).

7) The Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 (LA Bill No.6 of 2010)

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 45th annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Ltd., for the year ended 31st March, 2006, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు

### i) 2010, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010.”

(Pause)

The motion was adopted and the Bill was introduced.

**ii) 2010, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)**

ON BEHALF OF THE CHIEF MINISTER MINISTER FOR ROADS AND BUIDINGS (SMT. GALLA ARUNA KUMARI): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2010.”

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2010.”

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MINISTER FOR SECONDARY EDUCATION, RESIDENTIAL SCHOOLS AND ADULT EDUCATION (SRI MANIKYA VARA PRASAD) : Sir, I beg to move :

“That the Government be granted a sum not exceeding Rs.9824,38,.52,000/- under Demand No.XII (12) – School Education.”

MINISTER FOR HIGHER EDUCATION ( SRI D SRIDHAR BABU): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.2079,30,28,000/-, Demand No.XIII (13) – Higher Education."

MINISTR FOR LAW, COURTS, TECHNICAL EDUCATION AND I.T.I.s (SRI MOPIDEVI VENKATA RAMANA) : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.751,16,50,000/- under Demand No. XIV (14) – Technical Education."

(ON BEHALF OF MINISTER FOR INFORMATION TEHNOLOGY, YOUTH SERVICES AND SPORTS) MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRIDHAR BABU)

"That the Government be granted a sum not exceeding Rs.97,04,63,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

MINISTER FOR HEALTH AND FAMILY WELFARE, APVVP AND HOSPITAL SERVICES (SRI PITHANI SATYANARAYANA) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.4294,97,73,000/- under Demand No.XVI (16) – Sports and Youth Services."

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut-motions numbered from 440 to 579 are also deemed to have been moved. (అనుబంధం-3)

మ.1. 10

## అర్జీల సమర్పణ

శ్రీ కందుల నారాయణ రెడ్డి(మార్కాపురం)ః   అధ్యక్షా,  నా దగ్గరున్న పిటిషన్ సమర్పించటానికి సంబంధిత మంత్రి గారు లేరు.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః   సభలో మీరు పిటిషన్ ఇవ్వవలసింది స్పీకర్ గారికి కానీ మినిస్టర్ గారికి కాదు.

శ్రీ కందుల నారాయణ రెడ్డిః సార్, ఈ  పిటిషన్‌లోని అంశాల గురించి చాలా చెప్పాలి. నేను కొత్త. కాబట్టి నాకు కొంత టైం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ః   అట్లా కాదు......  మీరుపిటిషన్ లోని  అంశం జస్ట్ మెన్షన్ చేసి నాకు పంపించండి చాలు.

శ్రీ కందుల నారాయణ రెడ్డిః   సార్,  దేవాదాయ శాఖకు సంబంధించిన ఇస్యూ ఇది.  కోట్లాది రూపాయల ఆస్తులన్నింటినీ అక్కడున్న అధికారులు కేవలం పేపర్ల మీద చేతిరాతతో రాసి  నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారు.  దాని మీద ఎంక్వయిరీ చేయించమని తమరికి ఈ పిటిషన్ అందజేస్తున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ జి.జైపాల్ యాదవ్ః  సార్, మా కల్వకుర్తి నియోజకవర్గంలోని   ఐదు మండలాలలో గల రోడ్లకు సంబంధించిన విషయం.  ఆ రోడ్లపైన బ్రిడ్జెస్ లేక మండల కేంద్రాలకు రావటానికి చాలా కష్టమవుతున్నది. ఆ బ్రిడ్జెస్‌ను వాగులపై నిర్మించాలని  మీ  ద్వారా  ఈ పిటిషన్‌లో   ప్రభుత్వాన్ని  కోరడం జరుగుతున్నది.

(పిటిషన్ అందజేశారు )

MR.DEPUTY SPEAKER:   Tea break for Ten minutes.

(The House then adjourned for tea break for Ten  minutes at 1. 14 P.M.)

మ. 1.30

(After tea-break, the House re-assembled at 1.37 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమము

### సభా సమయానిన నియమావళి ప్రకారం సద్వినియోగపరచడం గురించి

SRI AKBARUDDIN OWAISI: Sir, Zero Hour is also not being taken up.

MR.DEPUTY SPEAKER: We are taking up the Zero Hour.

SRI AKBARUDDIN OWAISI: It is 1.40 p.m. now. The question hour is supposed to be completed in one hour. Not even a single issue listed under short discussion is taken up till now Sir. Either we are losing the question hour or the whole day is being taken up for the question hour. You please regulate it Sir.

MR.DEPUTY SPEAKER: We are on the Condolence Motion. To regulate the Business of the House, every party has to co-operate.

**(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)**

I am doing my best to try and regulate the Business of the House. I implore all the Hon’ble Members also to come forward and ensure that the Business of the House is taken up every day.

SRI AKBARUDDIN OWAISI: What is the time allotted for question hour Sir? Today, it lasted for nearly three hours. No issue listed under Rule 344 has been taken up. No Demand has been taken up for discussion.

MR.DEPUTY SPEAKER: Today, the question hour is for exactly two hours. We will try to regulate. Let me take up the Condolence Motion. Please sit down.

SRI AKBARUDDIN OWAISI: Sir, we are losing time in Adjournment Motions in the morning, and by the time the question hour is taken up, it is becoming late. Sir, what about the issue of 4% Reservation to Muslim Minorities? It is listed as the first item under Short Discussion and till now, it has not been taken up for discussion.

MR.DEPUTY SPEAKER: Akbaruddin Owaisi garu, you please be seated. It is listed in the agenda. We will take it up.

SRI AKBARUDDIN OWAISI: When will it be taken up for discussion Sir?

MR.DEPUTY SPEAKER: It is already listed. Certainly, we will take it up for discussion. Please cooperate.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi, Chandrayangutta Constituency): ڈپٹی اسپیکر صاحب! مختلف سیاسی موضوعات پر ایوان کا وقت ضائع ہو رہا ہے، لیکن چاہ فیصد مسلم تحفظات کے اہم ترین موضوع پر بحث کا موقع نہیں دیا جا رہا ہے۔ روزانہ Question Hour میں غیر معمولی دیر ہو رہی ہے، جبکہ ایجنڈے میں شامل دیگر موضوعات کو نظر انداز کیا جا رہا ہے، اور ان پر کوئی بحث نہیں ہو رہی ہے۔

جناب ڈپٹی اسپیکر صاحب: اکبرالدین اویسی صاحب! B.A.C. کی میٹنگ طلب کر کے ایجنڈے کو دوبارہ قطعیت دی جائے گی۔

You please be seated.

మ.1.40

Please co-operate.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Question Hour is going on till a very long time. The House is being adjourned frequently and the time is not being regulated properly.

MR. DEPUTY SPEAKER: Let all the Hon'ble Members come forward so that we will be able to regulate. You know very well the reasons why the House is being adjourned. You know the reasons. We are trying to finish the Question Hour in one Hour.

SRI AKBARUDDIN OWAISI: Sir, for what are we coming here? Either we lose the Question Hour, if not the whole day is going for Question Hour.

MR. DEPUTY SPEAKER: We all have to contribute to regulate the House. It is not for one party to co-operate. We are trying our best.

SRI AKBARUDDIN OWAISI: What about Demands? What about 344s? What about Short Discussions? Nothing is coming. What is happening?

MR. DEPUTY SPEAKER: We are now on Condolence Motion. Let this be taken up. What you are saying about 4% Reservations to Muslim Minorities is listed in the Agenda. It is listed. It will also be taken up first of all in the Short Discussions.

SRI AKBARUDDIN OWAISI: For how many days?

MR. DEPUTY SPEAKER: It is listed. As per the Agenda, it will be taken up.

SRI AKBARUDDIN OWAISI: Kindly give me the mike.

MR. DEPUTY SPEAKER: Please sit down. I thought that you are mentioning about Zero Hour. Now, Zero Hour will be taken up.

SRI AKBARUDDIN OWAISI: You have to regulate the business of the House. The House can't run like this. What about Short Discussion? What about 344? What about Demands? Have we completed single Demand? Is this the Democracy? It is a very sad state of affairs.

MR. DEPUTY SPEAKER: I request you to share your views with all other Floor Leaders and ensure ....

SRI AKBARUDDIN OWAISI: Who is responsible for this? Where is the House leading to?

MR. DEPUTY SPEAKER: Let us have a separate day to specifically discuss as to how to regulate the business of the House. You can give your suggestions at that point of time.

SRI AKBARUDDIN OWAISI: We are not implementing BAC decisions. Whatever decisions we take in the BAC, we are not implementing them in the House.

MR. DEPUTY SPEAKER: Please sit down. Let me take up Condolence Motion.

SRI AKBARUDDIN OWAISI: Sir, what about 4% Reservations to Muslim Minorities? You wanted to call the Advocate General at the time of Short Discussion on 4% to Muslim Minorities? What happened? When are we going to take it up?

MR. DEPUTY SPEAKER: We are allowing ample time for discussion. That itself is a democracy. We are trying to allow the Members to ventilate the grievances of the people. We are giving opportunity to everybody. We are now on Condolence Motion.

SRI AKBARUDDIN OWAISI: Kindly give me the mike Sir.

MR. DEPUTY SPEAKER: Once I allow you to speak, then we will have a lot of Members. They are also feeling that the House has to be regulated. Hon'ble Chief Minister told this morning. Everyone of us is feeling that the House has to be regulated. It is for the Members to contribute to regulate the House. It is not one party that has to contribute. Every party has to contribute.

(INTERRUPTIONS)

I have tried after the First Question today to allow single supplementary on all other Questions.

SRI AKBARUDDIN OWAISI: Where is single supplementary allowed today?

MR. DEPUTY SPEAKER: I am once again requesting you. We are on the Condolence Motion. Let me take the Condolence Motion.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: When will the Short Discussion regarding 4% Reservations to Muslim Minorities be taken up Sir?

MR. DEPUTY SPEAKER: I think, we can take it up tomorrow. Hon'ble Chief Minister will respond. Please sit down.

డా. కె.రోశయ్యః అధ్యక్షా, మనం ఇప్పటికే సమయం చాలా వృధా చేసుకున్నాము. ఫర్‌దర్‌గా వృధా చేయదలచుకోలేదు. మిత్రుడు తెలిపిన ఆవేదన చాలామంది సభ్యులలో ఉంది. ఒకరిని ఒకరు నింద వేసుకోవడానికి కాదు. ఎవరికి వారు అంతరాత్మ సాక్షిగా శాసనసభను సజావుగా నియమ నిబంధనలకు అనుగుణంగా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నామా, లేదా, అడ్డదారిన వ్యవహరిస్తున్నామా అనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాలి. గత నెల రోజులుగా చాలా సందర్భాలలో ఎంత వత్తిడి వచ్చినా, ప్రభుత్వం కూడా ఛెయిర్ ఇబ్బందులు చూస్తున్నాము. సభలో వ్యవహారం చూస్తున్నాము. సర్దుకుని వెళుతున్నాము. ఏదైనా విషయం ఉంటే దాని మీద ప్రస్తావన చేయడానికి ఒక పద్ధతి ఉంటుంది. అలా కాకుండా కావలసినప్పుడు శాసనసభ మొత్తం నా కంట్రోల్‌లో ఉంటుందని వ్యవహరించడం కాని మరొక విధంగా కాని ఇప్పటి వరకు చేయడం జరుగుతుంది. కనీసం అక్బర్‌గారు వ్యక్తం చేసిన ఆవేదనను అర్థం చేసుకొని రేపటి నుండి జరిగే కార్యక్రమాలు సవ్యంగా నిబంధనలకనుగుణంగా నడుపుదామని చిత్తశుద్ధితో మనం నిర్ణయం చేసుకుంటే మిగిలిన రోజులలో డిమాండ్సు వస్తాయి. అర్థవంతమైన చర్చ జరుగుతుంది. ప్రభుత్వం డిమాండ్సుకు జవాబు చెప్పాలి. ప్రశ్నలకు జవాబు చెప్పాలి. నిబంధనల ప్రకారం నడిస్తే ప్రభుత్వ బాధ్యత ఎక్కువగా ఉంటుంది. అందువల్ల మేము స్నబ్ చేయడం లేదు. ఆ బాధ్యతను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాము. సభను సజావుగా నడుపుకుందామని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. మరొకసారి ఆ విజ్ఞప్తుల జాబితాలో ఈ విజ్ఞప్తి కూడా ఉండాలని తెలియచేస్తున్నాను.

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కోనేరు రంగారావుగారి మృతి పట్ల

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః సంతాప ప్రతిపాదన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కోనేరు రంగారావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నది.

శ్రీ కోనేరు రంగారావుగారు 1972-78, 1978-83, 2004-09 సంవత్సరాలలో కృష్ణా జిల్లాలోని ఉయ్యూరు, కంకిపాడు, తిరువూరు శాసనసభ నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి మంత్రి వర్గంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయన డా.ఎం .చెన్నారెడ్డి, శ్రీభవనం వెంకట రామ్, శ్రీ టి. అంజయ, శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి మరియు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి మంత్రి వర్గాలలో సాంఘిక సంక్షేమం, గృహనిర్మాణం, దేవాదాయ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా పని చేశారు. ఆయన భూసంస్కరణలపై ఏర్పాటైన ఉన్నత స్థాయి సంఘానికి నేతృత్వం వహించి భూమిలేని పేద వారికి,

ప్రత్యేకించి సమాజంలోని అణగారిన అట్టడుగు వర్గాల వారికి అనుకూలంగా విశిష్టమైన సిఫారసులు చేశారు. ఆయన సమాజంలోని దళితులు, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీన వర్గాల వారి శ్రేయస్సు కొరకు కృషి చేశారు.

ఆయన 2010 మార్చి 15 వ తేదిన దివంగతులయ్యారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం .

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

## సభా కార్యక్రమము

## ముస్లిం మైనారిటీలకు 4 % రిజర్వేషన్లపై లఘు చర్చ గురించి

SRI AKBARUDDIN OWAISI: What about 4% Reservation?

MR. DEPUTY SPEAKER: We will take up tomorrow. I am assuring you that we will take it up tomorrow.

SRI AKBARUDDIN OWAISI: Sir, you give a Ruling to that effect. You please make an announcement.

MR. DEPUTY SPEAKER: I thank you for saying that we need to regulate the Business of the House. Definitely we will limit the Question Hour to one hour only. I request all the Members to co-operate. We will try to finish the Question Hour within one hour.

SRI AKBARUDDIN OWAISI: Will you take up the Short Discussion on 4% Reservations to Muslim Minorities tomorrow?

MR. DEPUTY SPEAKER: We will certainly take it up tomorrow.

Now Zero Hour. Let it be over quickly based on the request of the Members.

మ.1.50

## జీరో అవర్

శ్రీ పి.రాములు(అచ్చంపేట): అధ్యక్షా, అచ్చంపేట నియోజక వర్గంలో దాదాపు 30 గ్రామాలలో తీవ్రమైన మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నిన్న, మొన్న శ్రీశైలం రహదారిని దిగ్బంధించారు. గూడవల్లపల్లి గ్రామం, పోలిసెట్టిపల్లి గ్రామం,అప్పాపూర్ గ్రామం, చెన్నపల్లి గ్రామాలలో చాలా తీవ్రమైన నీటిసమస్య ఉంది. జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు చెబితే తగినన్ని నిధులు లేవని అంటున్నారు. మంచినీటి అవసరాలు తీర్చడానికి తగు చర్యలు లేవు. మా నియోజక వర్గానికి ప్రత్యేక అధికారిని పంపించి ఏజన్సీ ఏరియాకు ఆర్‌డిఓ స్థాయి అధికారిని పంపించి ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో గుర్తించి ఆ గ్రామాలలోని నీటిసమస్యను తీర్చాలని కోరుతున్నాను. ఎండాకాలం వస్తే బోర్లు మొత్తం ఎండిపోతున్నాయి. గతంలో ట్రాన్స్‌పోర్ట్ పెట్టి ఆ గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగింది.

తక్షణమే నీటివసతి లేని గ్రామాలకు ట్రాన్స్‌పోర్ట్ ద్వారా నీరు అందించి ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్(గ్రామీణ నీటిసరఫరా శాఖా మంత్రి) : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. జోగేశ్వరరావు (మండపేట): అధ్యక్షా, మండపేట పట్టణంలో ఇందిరమ్మ గృహ నిర్మాణంలో పథకం క్రింద 4900 మంది లబ్ధిదారులను గుర్తించి, 123 ఎకరాల భూమిని సేకరించారు. 27.2.2009న రాజశేఖర్ రెడ్డిగారి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. కాని 2167 మందికి 55 ఎకరాలు మాత్రమే ఇవ్వడం జరిగింది. వారంతా ఇళ్లు కట్టుకుంటున్నారు. కాని మిగిలిన భూమిని లెవలింగ్ చేసి అందరికీ ఇళ్లు నిర్మాణం పూర్తి కావాలని కోరుకుంటున్నాను. జెడ్.మేడపాడు గ్రామంలో 72 హౌసింగ్ లోన్సు ఇచ్చి బేస్‌మెంట్ వరకు కడితే, బిల్లులు మొత్తం చేశారు. కాని ఇళ్లు మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ఇళ్లు పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ ద్వారా సమాచారం అందచేస్తాము.

శ్రీ కె.ఎస్.రత్నం(చేవెళ్ల) : చేవేళ్ల నియోజక వర్గంలో రాణి ఇంజన్ వాళ్ల వల్ల వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్ వస్తుంది. ప్రభుత్వం అసైన్‌మెంట్ చేసిన భూమిలో ఆ కంపెనీ నిర్మాణం జరిగింది. దాని మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఆ అసైండ్ ల్యాండ్‌ను క్యాన్సిల్ చేసి, ఆ భూమిని పేదవారికి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ పి.రామ చంద్రారెడ్డి(అటవీశాఖా మంత్రి): సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సరైన సమాధానం పంపడం జరుగుతుంది.

డా. పరసా వెంకట రత్నయ్య (సూళ్లూరుపేట): అధ్యక్షా, సభ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నెల్లూరు సిటిలో అంబేద్కర్ భవన సముదాయం ఉంది. దానిలో ఖాళీ స్థలం ఉంది. దానిలో ఎస్‌సిల కోసం ట్రెయినింగ్ సెంటర్ కట్టాలనే ప్రతిపాదన ఉంది. కాని ఆ స్థలంలో సబ్ స్టేషన్ కట్టడానికి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు ప్రయత్నం చేశారు. డిడిఆర్‌సి మీటింగ్ జరుగుతుంటే ఇన్‌ఛార్జ్ మినిస్టర్ గారు, లోకల్ మినిస్టర్‌గారు, జిల్లాపరిషత్ ఛైర్మన్‌గారికి, కలెక్టరుగారికి దళిత సంఘాలన్నీ వచ్చి తమ కోసం ప్రతిపాదించిన స్థలంలో సబ్‌స్టేషన్ కడుతున్నారని చెబితే దానిని ఆపుచేయాలని ఆ రోజు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే మళ్లీ రెండు, మూడు రోజుల నుంచి అక్కడ సబ్ స్టేషన్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు పొజిషన్ ఏమిటంటే దళిత సంఘాలన్నీ అక్కడ మోహరించి ఉన్నాయి. అదే సమయంలో ఆ కాంట్రాక్టరు

వర్కర్లను అక్కడ పెట్టాడు. వీళ్లు పోతే పని మొదలు పెట్టాలని వాళ్లు, వాళ్లు పోతే పని మొదలు పెడతారేమోనని వీళ్లు అక్కడ ఉన్నారు. దీన్ని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా దళిత సంఘాల వాళ్ల మనో భావాలను దెబ్బతీసినట్లవుతుంది. లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుంది. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రి గారు కలెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చి ఆ పనిని ఆపేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ ద్వారా వారికి సమాచారం అందిస్తాము.

శ్రీమతి బంగారు ఉషా రాణి(పాలకొల్లు) : అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల యొక్క కష్ట సుఖాలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళల యొక్క కష్ట సుఖాలను స్వయంగా తెలుసుకొని ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించి గరీబీ హటావో దేశంలో పేదరికాన్ని పారద్రోలాలి అని చెప్పిన ఇందిరా గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని పరిపాలన కొనసాగిస్తూ ఇందిరమ్మ పింఛన్ల ద్వారా దేశంలో పేదరికాన్ని పారద్రోలాలని, మహిళలకు సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో పింఛన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి ఆర్థిక మంత్రి, ప్రస్తుత మన ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారు కూడా అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారికి చేదోడు వాదోడుగా ఉండి అన్ని పథకాలు అమలు చేయడంలో పూర్తి సహకారం అందించడం ప్రశంసనీయం. కార్డుల ఏరివేత సమయంలో ఈ వృద్ధులు చాలా మంది అవగాహన లేక గతంలో వయస్సు సరిగా నమోదు చేయించుకోక పోవడంతో అధికారులు వారి ఇష్టానుసారంగా కార్డుల్లో వయస్సు నమోదు చేయడం వలన చాలా మంది వృద్ధులు పింఛన్లు లేక చాలా బాధ పడుతున్నారు. 80 సంవత్సరాలున్న వృద్ధులకి కూడా కార్డుల్లో 55 సంవత్సరాలు, 60 సంవత్సరాలుగా నమోదు కావడం వలన రేషన్ కార్డుతో పాటు వారికి పింఛన్లు కూడా పోయాయి. దాని వలన మేము గ్రామాలకి వెళుతుంటే వారు పడే బాధలు విన్నప్పుడు మమ్మల్ని కలిచి వేస్తున్నాయి. దీని మీద ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వ డాక్టర్లను ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో ప్రతి వారికి సరైన వయస్సును నమోదు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్(గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి) : అధ్యక్షా, విషయం నోట్ చేసుకోవడం జరిగింది. వారికి సమాధానం పంపిస్తాను.

శ్రీ పి.రామాంజనేయులు( భీమవరం) : అధ్యక్షా, భీమవరం నియోజక వర్గంలో తుండూరు గ్రామంలో పిహెచ్‌సీ కోసం అప్లై చేయడం జరిగింది. ఆ గ్రామస్తులందరూ రెండెకరాల పొలం ఇచ్చి రూ.2 లక్షలు డొనేషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి మూడు సంవత్సరాల క్రితమే తీసుకు వచ్చినా ఇంత వరకూ ఏ రకమైన చర్య తీసుకోలేదు. అక్కడ ఆ పిహెచ్‌సి చాలా ఇంపార్టెంట్. సుమారుగా 30 నుంచి 40 వేల మంది చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ఆ గ్రామానికి వస్తారు. వెంటనే అక్కడ పిహెచ్‌సి ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి(వైద్యవిద్య శాఖ మంత్రి): సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (కందుకూరు) : అధ్యక్షా, ఇది భారీ నీటి పారుదల శాఖామాత్యులకు సంబంధించిన అంశం. ఇది సోమశిల ఉత్తర కాలువకు సంబంధించి 72 కిలో మీటర్ నుండి 104 వ కిలోమీటర్ వరకు కూడా పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. దీంట్లో 0/0 నుంచి 72/0 వరకు ప్రస్తుతం చేస్తున్న కాంట్రాక్టరు వారు ఇచ్చిన తప్పుడు సర్టిఫికేట్ల ఆధారంగా అవన్నీ కోర్టులో ఫైల్ చేయడం జరిగింది. దీని వలన ఈ ప్రాజెక్టు క్రింద కొత్తగా తీసుకొని రాబడుతున్న లక్షా ఇరవై వేల ఎకరాల యొక్క మనుగడ ఈరోజు ప్రశ్నార్థకంగా మారుతుంది. కాబట్టి దీని మీద మంత్రి గారు తగు చర్య తీసుకొని వెంటనే ఆ జాయింట్ వెంచర్ ఏదైతే సూర్య కన్‌స్ట్రక్షన్స్ ఉందో వారు ఇచ్చిన తప్పుడు సర్టిఫికేట్లను పరిశీలించి ఈ కాలువ త్వరిత గతిన పూర్తయ్యేట్లుగా తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు ప్రస్తావన చేసిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకొంటాము.

మ.02.10

శ్రీ ఎం.నాగవీర ప్రసాద రాజు (నర్సాపురం) : అధ్యక్షా, సముద్ర తీర ప్రాంతమైన నరసాపురం నియోజక వర్గంలో ఎక్కువ మంది మత్స్యకారులు జీవిస్తున్నారు. వీరందరి జీవన విధానం సముద్ర వేట. అయితే వీరు వేటాడిన మత్స్య సంపద అమ్ముకోవడానికి సరియైన మార్కెటింగ్ సదుపాయం లేక తీవ్రంగా నష్టపోతున్నారు. మా ప్రాంతంలో మినీ ఫిషింగ్ ప్లాట్‌ఫారాలు కావాలని గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. డీజిల్ కొరకు, ఐస్ కొరకు 70, 80 కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవడానికి వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా మినీ ఫిషింగ్ ప్లాట్‌ఫారాలు కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఇప్పటికే సర్వే చేయడం అక్కడ కొన్ని ఎకరాలు భూమిని కేటాయించడం కూడా జరిగింది. కానీ ఇంత వరకు ఆ పనులు వేగవంతం కాలేదు. మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థ సారథి (పశుసంవర్థక శాఖ మంత్రి) : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ పి.రమేష్ బాబు (పెందుర్తి) : అధ్యక్షా, మా పెందుర్తి నియోజక వర్గంలోని పరవాడ మండలంలో 2500 ఎకరాలు APIIC ద్వారా డెవలపర్ ఫార్మాస్‌కి ఇవ్వడం జరిగింది. అప్పుడు 2500 ఎకరాల్లో 1200 ఎకరాలు వివిధ గ్రామాలుంటే వాళ్లను ఖాళీ చేయించడం జరిగింది. అలాగే ఇంకొక 1200 ఎకరాలు పంట పొలాలు ఖాళీ చేయించడం జరిగింది. ఫార్మా కంపెనీలు మొదలయ్యాయి గానీ ఇప్పటి వరకూ నిరాశ్రయులకు పక్కా కాలనీలు కట్టివ్వలేదు. అలాగే ఖాళీ చేసిన వాళ్లకు ఉద్యోగ వసతులు ఇస్తామని అప్పుడు చెప్పడం జరిగింది. కానీ ఆ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరగ లేదు. అంతే కాకుండా ఈ ఫార్మా కంపెనీల వల్ల అనేక సమస్యలతో చుట్టు ప్రక్కల ప్రాంతాల వాళ్లు ఇబ్బంది పడుతున్నా, వాళ్లు కాలుష్యం కోరల్లో చిక్కుకు

పోయినా ఆ కంపెనీ వాళ్లు గానీ ప్రభుత్వం గానీ ఏవిధంగానూ పట్టించుకోవడం జరగలేదు. మొన్న జిల్లా సమీక్షా సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారికి కూడా ఈ విషయం విన్నవించుకోవడం జరిగింది. తక్షణమే చర్యలు తీసుకొని ఆ ప్రాంత వాసులను కాలుష్యం నుంచి కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (భారీపరిశ్రమల శాఖమంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకొంటాము.

SRI AKBARUDDIN OWAISI: Hon’ble Dy. Speaker Sir, the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board has been facing acute shortage of water as well as finances. Because the 3rd phase of Krishna Water is not being taken up and at the same time, the water levels at Singur and Manjira are falling down, Hyderabad city is facing acute shortage of water.

When I say about the acute shortage of finances, every month the total collections of Hyderabad Metropolitan Water Supply and Sewerage Board are, from water and sewerage cess, the collections are Rs.27 crore and from new connections they collect Rs.6 crore and from other sources, they collect Rs.1 crore. The total collections for every month comes to Rs.34 crore. But the total expenditure per month is Rs.42 crore. Just on power charges, the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board is paying Rs.16 crore. On staff salaries, they are paying Rs.10 crore. On operation and maintenance they are paying Rs.7 crore. On administrative expenses, they are paying Rs.1.5 crore. Interest on loans is Rs.400 crore for the completion of works of 2nd and 1st phase of Krishna water and the interest that is being paid is Rs.2.5 crore and again repayment of loan is Rs.5 crore. The cash deficit per month is Rs.8 crore per month.

Sir, through you I would like to request the Government to please grant 50% of subsidy on the present power charges for Hyderabad Metropolitan Water Supply and Severage Board and at the same time, I would like to request the Government to take over the debt of Rs.400 crore, which is there for Hyderabad Metorpolitan Water Supply. Sir, in the year 2006 Late Chief Minister Dr. Y.S. Rajasekhara Reddy had given instructions to Hyderabad Metropolitan Development Authority to release Rs.50 crore to Hyderabad Metropolitan Water Supply every year and right from the year 2007, Rs.50 crore has not been paid. I request the Government to pay that Rs.50 crore.

Sir, in the last year’s budget, the amount which was sanctioned for Hyderabad Metropolitan Water Supply and Sewerage Board was Rs.466 crore, out of which only 1st quarter has been released and the 2nd quarter, 3rd quarter and 4th quarter has not been released. I request you Sir, to release the amount for 2nd, 3rd and 4th quarters.

Sir, the betterment charges are collected by GHMC and Hyderabad Metropolitan Development Authority. What are the betterment charges collected for? They are collected to provide basic civic amenities. I request the Government to give some share

of betterment charges to Hyderabad Metorpolitan Water Supply and Sewerage Board because they are supplying water. When Hon'ble Minister was giving reply on Godavari, Pranahita and Chevella project, he had mentioned that Rs.700 crore was spent on this project. For 3rd phase of Krishna water, only Rs. 733 crore is required. Why don't you get 3rd phase of Krishna water? I request the Government to please make a note of it and give appropriate answer for releasing the amount. Lastly Sir, Hyderabad Metropolitan Water Supply and Sewerage Board does not have funds for replacement of pollution lines, sewerage system and for providing water tankers during the summer season.

Sir, through you I request the Government to please call for a meeting of city Legislators to tackle this acute shortage of water in Hyderabad city.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలన చేసి కన్సిడర్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె.సాంబశివ రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, పాత్రికేయ సోదరులకు, శాసన సభ్యులకు, ఐఏఎస్, ఐపిఎస్ అధికార్లకు, న్యాయమూర్తులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ఉద్దేశంతో 2006వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జీఓ నెంబర్లు 521, 522 పేరుతో రెండు జీఓలను హైదరాబాద్ నగరంలో 70 ఎకరాలు కేటాయిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ కోఆపరేటివ్ సొసైటీకి కేటాయిస్తూ విడుదల చేయడం జరిగింది. ఆ జీఓల్లో విధి, విధానాలు సరిగా లేవనే పేరుతో దానికి కొన్ని మార్గదర్శకాలను సూచిస్తూ హైకోర్టు ఆ జీఓలను కొట్టివేయడం జరిగింది. ఆ హైకోర్టు తీర్పును సాకుగా తీసుకొని అన్ని జిల్లాలలో ఉన్న పాత్రికేయులకు కూడా ఇళ్ల స్థలాలను ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. అందువలన మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది హైకోర్టు సూచించిన విధంగా మార్గ దర్శకాలతో కొత్త జీఓలను విడుదల చేసి అవసరమైతే పాత్రికేయులను, ఎంఎల్ఏలు, ఎంపీలు, న్యాయమూర్తులు మొదలైన వాళ్లను రెండు విభాగాలుగా విడగొట్టి రెండు ప్రత్యేక జీఓలను తీసుకు వచ్చి తద్వారా పాత్రికేయ సోదరులందరికీ త్వరిత గతిన ఇళ్ల స్థలాలను ఇచ్చే విధంగా చూడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవెన్యూ శాఖ మంత్రి) : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని అర్థం చేసుకున్నాము. గవర్నమెంటు తగిన విధంగా యాక్ట్ చేస్తుంది. సందర్భం వచ్చినప్పుడు తగు నిర్ణయాలు తీసుకొంటుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలో ప్రభుత్వానికి చెందిన సుమారు 2000 ఎకరాల భూమి 461 సర్వే నెంబరులో ఉప్పు సాగు కోసం, రొయ్యల సాగుకోసం దురాక్రమణ జరుగుతున్నది. ఈ భూమి కబ్జాకు గురైనట్లు కూడా ఇటీవల సర్వేలో తేలింది. అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి బకింగ్‌హామ్ కెనాల్, పైడేరు వంటి వాగులు కూడా దురాక్రమణకు గురై కుంచించుకు పోతున్నాయి. కాబట్టి ప్రభుత్వాన్ని నేను కోరేది ఒక్కటే. ఈ విషయంలో గత నెల రోజులుగా జెమినీ న్యూస్ ఛానల్‌లో రెగ్యులర్‌గా వస్తున్నా, సర్వే జరిపి ఆక్రమణకు గురైందని తెలిసినా కూడా ఎందుకీ ఆక్రమణ దారులపైన ప్రభుత్వం చర్య తీసుకోవడం లేదో తెలపాలని నేనడుగుతున్నాను. జెమిని న్యూస్ ద్వారా రెగ్యులర్‌గా ప్రతి రోజు చూపిస్తున్నారు. కాబట్టి మిమ్మల్ని కోరేది ఈ ప్రభుత్వ భూములను రక్షించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం మీద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మ.2.10

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇది 2500 మంది ఎయిడెడ్ టీచర్లకు సంబంధించిన సమస్య. 2005 సంవత్సరంలో Act, 37 ను తీసుకొచ్చారు. దీనివల్ల ఇరవై అయిదు సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఎయిడెడ్ టీచర్లకు వాళ్ల సర్వీసు మొత్తం బ్రేక్ కావడం జరుగుతున్నది. వాళ్లు అయిదు నుంచి పన్నెండు ఇంక్రిమెంట్లు కోల్పోతున్నారు. వాళ్లకు రావలసిన మెడికల్ బెనిఫిట్స్ గాని చట్టపరమైన ఇతరత్రా బెనిఫిట్సు కాని ఏవీ వర్తించే విధంగా లేదు. అందువల్ల Act,37 ను రద్దైనా చేయాలి లేదంటే దానిని సవరించి వాళ్లకు ఏ విధంగా నష్టం జరగకుండా కావలసిన పద్దతులలో చట్టపరంగా అన్ని బెనిఫిట్లు వర్తించే విధంగా ప్రయత్నం చేయాల్సిన అవసరమున్నది. వారు ఈరోజు నుంచి నిరాహార దీక్షలు చేస్తున్నారు. పదవ తారీఖున కూడా వారు వచ్చి ధర్నా చేసి ప్రభుత్వానికి ఒక మెమోరాండం ఇచ్చి వెళ్లారు. కేవలం 2500 మంది మాత్రమే ఉన్నారు కాబట్టి ప్రత్యేకంగా మంత్రిగారు వీరి గురించి శ్రద్ద తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (మాధ్యమిక శాఖ మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానికి తగిన సమాధానాన్ని వారికి పంపిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

•డా.ఎన్.జయ ప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, జంట నగరాలలోని నీటి సంక్షోభం గురించి మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు. నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తేవాలనుకున్నది ఏమిటంటే రోజుకు 330 మిలియన్ గ్యాలన్ల నీటిని జంట నగరాలలో సరఫరా చేస్తున్నారు. అంటే రోజుకు సుమారుగా 150 కోట్ల లీటర్లు. ఎనభై లక్షల జనాభాకు రోజుకు తలసరి 180 లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నాము. అంటే లండన్, ప్యారిస్ నగరాలకంటే కూడా ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నాము, కాని నీళ్లు అందడం లేదు. నీళ్లు వచ్చిన వారికేమో ఎక్కువ ప్రెజర్ వచ్చి నీరు వృధా అవుతున్నది, వాటికి ట్యాపులు కూడా సరిగా ఉండవు. లేనిచోటనేమో చుక్క కూడా నీరు లేదు. నీటి సరఫరా అస్థవ్యస్థంగా ఉన్నదని వాటర్ సప్లై బోర్డు వారికి చెబితే; ఏం లేదండి! మాకు మూడు వేల కోట్ల రూపాయలుంటే సరిపోతుంది, మేం చేసేస్తామని చెబుతారు. ఈ ప్రభుత్వానికి ఏ మాట చెప్పినా కూడా మూడు వేల కోట్లు, ముప్పై వేల కోట్లు, మూడు లక్షల కోట్లు అని సున్నాలు చేర్చుకోవడమే.

కృష్ణా జలాల విషయంలో రెండు ఫేజ్‌లు పూర్తి చేసి మూడవ ఫేజ్ టేకప్ చేయాలంటే ఏడు వందల కోట్ల రూపాయలతో అయ్యే పథకాన్ని చేపట్టకుండా గోదావరి జలాల కోసం 3,500 కోట్ల రూపాయలతో సిద్దంగా ఉన్నది ఈ ప్రభుత్వం. డబ్బు లేకపోయినా అప్పు చేసి పప్పు కూడు తిన్నట్లుగా. అందుచేత హైదరాబాదు నగరంలో నీటి సరఫరా కోసమని ఉన్న నీటిని సరిగా నియంత్రిస్తే, ఉన్న కనెక్షన్ల ప్రకారం, ఉన్న మీటర్ బిల్లింగ్ ప్రకారం ఆయా వార్డులలో, సర్కిళ్లలో నీటిని సరఫరా చేసినట్లైతే న్యాయం జరుగుతుంది. అంతే కాకుండా, అసంబద్దమైన పథకాలను కట్టిపెట్టి అంటే రూ.700 కోట్లు ఖర్చు పెట్టేదానికి, రూ.3500 కోట్లు అంటే ఎవరండీ

---

• An asterisk before the name indicates confirmation by the Member.

ఈ ప్రపంచంలో ఖర్చు పెట్టేది. ఎందుకు ఈ రాష్ట్రాన్ని, నగరాన్ని దివాలా తీయిస్తున్నారు. నేను ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరేదేమిటంటే మీరు దయచేసి మేం చెప్పేవి వాస్తవాలు కాకపోతే మమ్మల్ని నోరు మూయించండి. మేం చెప్పేవి వాస్తవాలనుకుంటే సమీక్షించి ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలను కాపాడతారని ఆశిస్తున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. వాటిని తప్పనిసరిగా పరిశీలించి సమాధానం పంపించడం జరుగుతుంది.

MRS. CHRISTENE LAZAURUS (Nominated) : Thank you Sir for this 2 minutes intervention. All the issues of minorities must be the concern of the majorities. This is so important. Through out the world, the Christians are in the lent season of praying and fasting. Right now a church in Medchal has been closed. The people are crying outside the church asking for it to be opened. I have represented this matter to the local MLA, to the Minister for Home and to the Chief Minister. I heard that this property was sold and the buyer is demanding that the property be given to him immediately. This is very important issue that is going on all over Andhra Pradesh. I request you not only to protect the properties of Christians but also see that the church is opened.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. వాటిని తప్పనిసరిగా పరిశీలించి సమాధానం పంపించడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI : The Church is not closed. The Church has been sold. Sir, in this House, late Chief Minister Dr. Y.S. Rajasekhara Reddy has given assurance that no Christian properties would be sold. The Registration Officers were also given instructions. But in spite of the instructions, the church has been sold.

MR. DY. SPEAKER : Please give proper representation and I am sure the Minister will take care of it.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, తప్పనిసరిగా పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI : Order has been given in this House to the Registration department that no registration should be done for any property belonging to any religion.

MR. DY. SPEAKER : I request the Minister to examine the matter in detail.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. వాటిని తప్పనిసరిగా పరిశీలించి సమాధానం పంపించడం జరుగుతుంది.

MR.DY.SPEAKER: Yes, C.M Garu on the Resolution.

## ప్రభుత్వ తీర్మానము

## రాష్ట్రపతి ఉత్తర్వులో మార్పు కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి

డా. కె.రోశయ్య: అధ్యక్షా, నిన్న శాసనసభలో సాయంకాలం 4.30 గంటలకు సభలో ఉన్న అన్ని పక్షాలకు చెందిన సభ్యులను పిలిచి మాట్లాడతానని వాగ్దానం చేశాము. ఆ వాగ్దానం ప్రకారంగా సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ప్రస్తుతం అందరి మనసుల్లో ఉన్నటువంటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్‌లో మార్పు చేయడానికి చర్చ జరిపి, చర్చలో అందరి అభిప్రాయాన్ని కలిపి తీర్మానం రూపంలో ప్రవేశపెడతున్నాం.

Sir, I beg to move:

"That this House resolves to request the Ministry of Home Affairs, Government of India to obtain the approval of President of India to delete Clause (f) of Para 14 of the Andhra Pradesh Public Employment (Organization of Local Cadres and Regulation of Direct Recruitment) Order, 1975" .

(INTERRUPTIONS)

MR. DY. SPEAKER : If you come to the podium like this how can you discuss?

(INTERRUPTIONS)

Motion moved. The question is:

"That this House resolves to request the Ministry of Home Affairs, Government of India to obtain the approval of President of India to delete Clause (f) of Para 14 of the Andhra Pradesh Public Employment (Organization of Local Cadres and Regulation of Direct Recruitment) Order, 1975" .

(PAUSE)

The Motion was adopted and the Resolution was passed.

The House is adjourned to meet again tomorrow i.e., on 19.3.2010 at 9.00 am)

(The House then adjourned at 2.18 pm to meet again 19th March, 2010 at 9.00 am)